# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 84 | పేజీలు : 08 | మంగళవారం | 31-03-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


# మరో సరికొత్త వ్యవస్థ..

**తెలంగాణలో ఈగల్,హైడ్రా తరహాలో మరో సరికొత్త వ్యవస్థ...రేవంత్ రెడ్డి ప్రకటన**

- ఆహార కల్తీ నియంత్రణ కోసం సరికొత్త వ్యవస్థను తీసుకువస్తామన్న ముఖ్యమంత్రి
- దేశంలోని చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తామని వెల్లడి
- రైతుల హక్కులను కాపాడేందుకు కనీస మద్దతు ధర చట్టం తెచ్చామన్న సీఎం



2

## 'హేట్ స్పీచ్' బిల్లు ప్రజాస్వామ్య గొంతును నొక్కేందుకే

- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'హేట్ స్పీచ్' బిల్లుపై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- ప్రజాస్వామ్య గొంతును నొక్కేందుకే ఈ చట్టం తెస్తున్నారని ఆరోపణ
- బిల్లులోని నిబంధనలు అస్పష్టంగా, దుర్వినియోగానికి ఆస్కారం కల్పిస్తాయన్న కేటీఆర్
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే జైలుకు పంపే ప్రమాదం ఉందని హెచ్చరిక
- బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్

2



## క్యూబాకు రష్యా చమురు నౌక...

2

**అనుమతిస్తున్నట్లు ట్రంప్ ప్రకటన**



- కొన్నాళ్లుగా క్యూబాకు చమురు రవాణాపై అమెరికా ఆంక్షలు
- మార్చి 8న రష్యా పోర్ట్ నుంచి బయలుదేరిన ం చమురు నౌక
- చమురు నౌక ఏ దేశానికి చెందినదైనా అనుమతిస్తున్నామన్న ట్రంప్



## న్యాయవాదుల రక్షణ కోసం ప్రొటెక్షన్ బిల్లు

2

- అడ్వొకేట్స్ ప్రొటెక్షన్ బిల్లు తీసుకువస్తామన్న మంత్రి
- న్యాయవాది వామనరావుదంపతుల హత్యను ప్రస్తావించిన మంత్రి
- బీఆర్ఎస్ నాయకుల ప్రోద్భలంతోనే వారు హత్యకు గురయ్యారని ఆరోపణ



# గృహ నిర్బంధం చేసారని అనుమానం

2

సీఎం రేవంత్ రెడ్డి

- గృహ నిర్బంధం చేశారనేది నా అనుమానం
- కేసీఆర్ వల్లే నాకు గుర్తింపు వచ్చింది
- ఎంపీ లక్ష్మణ్ రాజీనామా చేయాలి..!
- ఇది పార్టీల సమస్య కాదు.. సౌత్ ఇండియా, ప్రజా సమస్య
- రాష్ట్ర ప్రజలందరికీ త్వరలో క్యాన్సర్ పరీక్షలు
- సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై మాట్లాడారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటున్నారని అందరూ అంటున్నారని.. ఆయన్ను గృహ నిర్బంధం చేశారని తనకు

## అసోంలో ఒకప్పుడు అస్థిరత, అశాంతి

- గత దశాబ్ద కాలంలో అన్నీ మారిపోయాయ్: ప్రధాని మోదీ
- అసోంలో బూత్ స్థాయి కార్యకర్తలతో మాట్లాడిన మోదీ
- కాంగ్రెస్ దుష్పరిపాలన గురించి తొలిసారి ఓటు వేస్తున్న వారికి తెలియజేయాలని వెల్లడి

2



హైదరాబాద్ పల్స్,డెస్క్

అసోంలో ఒకప్పుడు దీర్ఘకాలం అస్థిరత, అశాంతి నెలకొన్నప్పటికీ, గత దశాబ్దంలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నించిందని తెలిపారు. ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్న అసోంలో 'మేరా బూత్ సబ్సే మజ్‌బూత్ సంవాద్' కార్యక్రమంలో భాగంగా బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలతో మాట్లాడుతూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

'రాష్ట్ర అభివృద్ధికి శాంతి పునాది'

గతంలో హింసతో అల్లకల్లోలమైన అసోం ఇప్పుడు నూతన ఆత్మవిశ్వాసంతో

## వారు లేకపోతే ఈరోజు తెలంగాణలో ముఖ్యమంత్రులు, మంత్రులు ఉండేవారా?: విజయశాంతి

2

- తెలంగాణ ఉద్యమకారుల తరపున గళం వినిపించిన విజయశాంతి - పదవుల కంటే ముందు ఉద్యమకారుల త్యాగాలను గుర్తించాలన్న విజయశాంతి - ఉద్యమకారుల విషయంలో బాధ్యతను నిర్వర్తించాలని సూచన



## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయండి

2

- మంత్రి పొంగులేటిపై అవినీతి ఆరోపణలు చేసిన బీఆర్ఎస్
- అక్రమ మైనింగ్, భూ కబ్జాలపై విచారణ జరపాలని డిమాండ్
- కేటీఆర్ నేతృత్వంలో గవర్నర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం
- సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కోరిన బీఆర్ఎస్

## కుమ్మక్కు వల్లే మోదీ మౌనం

- బీజేపీ, ఎల్‌డీఎఫ్ కుమ్మక్కు వల్లే శబరిమలపై మోదీ మౌనం : రాహుల్ గాంధీ
- ఎన్నికల్లో కలిసొచ్చే మతపరమైన అంశాలపైనే ప్రధాని మాట్లాడుతారు
- శబరిమలలో ఏం జరిగిందో మోదీ మర్చిపోయారు
- అయ్యప్ప ఆలయం బంగారం స్థానంలో ఇత్తడిని పెట్టారు
- ఎల్‌డీఎఫ్‌తో రహస్య అవగాహన వల్లే మౌనం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

2



హైదరాబాద్ పల్స్,డెస్క్


వెళ్లినా ఆలయాలు, మతం గురించే మాట్లాడే ప్రధాని మోదీ, పాలక్కడ్ ఎన్నికల ప్రసంగంలో శబరిమల అంశంపై మౌనం వహించడం సరికాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, వామపక్ష ఎల్‌డీఎఫ్ కూటమి కలిసి పనిచేస్తున్నందు వల్లే ఇలా జరిగిందని ఆయన ఆరోపించారు. మతం

## ఇది మా మత్స్య సంపద...

**ఇతర రాష్ట్రాల జాలర్లు రావడం కరెక్ట్ కాదు**

- నాయుడుపేటలో ఇళ్ల పంపిణీ బహిరంగ సభకు హాజరైన సీఎం చంద్రబాబు
- పొరుగు రాష్ట్రాల జాలర్లను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడి
- నెల్లూరు తీర ప్రాంతానికి తక్షణం రెండు గస్తీ బోట్లు మంజూరు
- స్థానిక మత్స్యకారుల ప్రయోజనాలు కాపాడాలని కలెక్టర్లకు ఆదేశాలు

2



హైదరాబాద్ పల్స్,అమరావతి

ఇతర రాష్ట్రాల జాలర్లు ఆంధ్రప్రదేశ్ జలాల్లోకి ప్రవేశించి చేపల వేట సాగించడం ఏమాత్రం సరికాదని, ఇక్కడి మత్స్యకారుల జీవితాలను దెబ్బతీసే ఈ చర్యలను ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్థానిక మత్స్యకారుల ప్రయోజనాలకు ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. నేడు నాయుడుపేటలో ఇళ్ల పంపిణీ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన సీఎం, పొరుగు రాష్ట్రాల

# మరో సరికొత్త వ్యవస్థ..

**మొదటి పేజీ రువాయి**

ఈగల్, హైడ్రా తరహాలో మరో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. మాదక ద్రవ్యాలను నిరోధించడానికి 'ఈగల్', హైదరాబాద్ నహానగరంలో చెరువులు, నాలాలు, ప్రభుత్వ స్థలాల రక్షణ కోసం 'హైడ్రా' అనే వ్యవస్థలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. త్వరలో ఆహార కల్తీ నియంత్రణ కోసం సరికొత్త వ్యవస్థను తీసుకువస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.సోమవారం ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ, హైడ్రా, ఈగల్ తరహాలో సరికొత్త వ్యవస్థను తీసుకువస్తామని అన్నారు. దేశంలో చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తామని తెలిపారు.రైతుల హక్కులను కాపాడేందుకు తాము కనీస మద్దతు ధర చట్టం తీసుకువచ్చామని గుర్తు చేశారు. పంటకు ధర నిర్ణయించే అవకాశం రైతుకు లేకుండా పోయిందని వాపోయారు. వారి అవసరాలను ఆసరాగా చేసుకుని దళారులు దోపిడీ చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

# ఇది మా మత్స్య సంపద...

**మొదటి పేజీ రువాయి**

జాలర్ల చొరబాట్లను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఈ విధానం వల్ల స్థానిక మత్స్యకారుల జీవనోపాధికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని, దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు తక్షణ చర్యగా నెల్లూరు తీర ప్రాంత పరిరక్షణ కోసం రెండు ప్రత్యేక గస్తీ బోట్లను మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అవసరమైతే మరో నాలుగు గస్తీ బోట్లను కూడా పంపించి తీర ప్రాంత నిఘాను మరింత కట్టుదిట్టం చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యతను నెల్లూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. "మనకు సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉంది. మన మత్స్య సంపద మన మత్స్యకారులకే చెందాలి. తమిళనాడు, పుదుచ్చేరి నుంచి వచ్చి మన జలాల్లో చేపలు పట్టుకోవడానికి వీల్లేదు. వారిని ఇక్కడికి రానివ్వకుండా కట్టడి చేస్తాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.గతంలో తీర ప్రాంత నిఘా కోసం తాము 20 బోట్లను ఏర్పాటు చేస్తే, వైసీపీ ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసిందని, ఫలితంగా 12 బోట్లు నాశనమయ్యాయని ఆయన ఆరోపించారు. మత్స్యకారులకు అన్యాయం జరగకుండా చూడటం తన బాధ్యత అని పునరుద్ఘాటించారు.ఇదే సభలో మత్స్యకారుల సంక్షేమానికి తీసుకుంటున్న మరిన్ని చర్యలను కూడా సీఎం వివరించారు. చేపల వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతిని "మత్స్యకార సేవ" పథకం ద్వారా రూ.20 వేలకు పెంచినట్లు తెలిపారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 1.29 లక్షల కుటుంబాలకు రూ. 259 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. మత్స్యకారులకు నష్టం కలిగించేలా గత ప్రభుత్వం తీసుకొచ్చిన 217 జీవోను కూడా రద్దు చేశామని గుర్తుచేశారు.

## క్యూబాకు రష్యా
# చమురు నౌక...

**మొదటి పేజీ రువాయి**

క్యూబాకు వెళ్లే రష్యా చమురు నౌకను అనుమతిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. క్యూబాకు చమురు రవాణాపై కొంతకాలంగా అమెరికా ఆంక్షలు కొనసాగుతున్నాయి. తాజాగా ట్రంప్ ఈ ఆంక్షలను సడలించారు. 7.3 లక్షల బ్యారెళ్ల ముడిచమురుతో రష్యా నౌక 'అనాటోలీ కొలోడ్కిన్' మార్చి 8న రష్యా పోర్ట్ నుంచి బయలుదేరింది. ఇంగ్లీష్ ఛానల్ మీదుగా అట్లాంటిక్ చేరుకుంది.అయితే అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఈ నౌక క్యూబా చేరడంపై ఇప్పటి వరకు సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో ట్రంప్ స్పందిస్తూ, క్యూబాకు చమురు చేరవేయాలని ఏ దేశం అనుకుంటుందో దానితో తమకు సమస్య లేదని, అది రష్యా అయినా, మరే దేశమైనా ఇబ్బంది లేదని అన్నారు. ఎందుకంటే క్యూబా ప్రభుత్వం త్వరలో నేలకూలుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే, అంతలోనే అమెరికా నుంచి మరొక ప్రకటన వచ్చింది. రష్యా చమురు నౌకను అనుమతిస్తున్నట్లు తెలిపింది.కాగా, ఈ చమురు నౌక మంగళవారం క్యూబాకు చేరుకునే అవకాశం ఉంది. వెనెజువెలా అధ్యక్షుడు మదురోను అమెరికా అదుపులోకి తీసుకున్నప్పటి నుంచి ఆ దేశానికి చమురు రవాణా నిలిచిపోయింది. వెనెజువెలాకు చమురు చేరవేసే దేశాలపై అధిక సుంకాలు విధిస్తామని ట్రంప్ ఇదివరకే హెచ్చరించారు. ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో, ఆ తర్వాత తమ లక్ష్యం క్యూబా అని కూడా ఇటీవల ట్రంప్ ప్రకటించారు.

# వారు లేకపోతే ఈరోజు తెలంగాణలో ముఖ్యమంత్రులు, మంత్రులు ఉండేవారా?: విజయశాంతి

**మొదటి పేజీ రువాయి**

తెలంగాణ రాష్ట్రం కోసం తెగించి పోరాడిన ఉద్యమకారులు లేకపోతే, ఈరోజు రాష్ట్రంలో ముఖ్యమంత్రి కానీ, మంత్రులు కానీ ఉండేవారా అని శాసనమండలి ఎమ్మెల్సీ విజయశాంతి ప్రశ్నించారు. రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన వారి తరఫున విజయశాంతి మండలిలో తన గళం వినిపించారు.పదవుల కంటే ముందు ఉద్యమకారుల త్యాగాలను గుర్తించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు వివిధ సందర్భాలలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమకారులను ఆదుకోవడం ప్రభుత్వం బాధ్యత అన్నారు.ఉద్యమకారుల విషయంలో ఈ ప్రభుత్వం తన బాధ్యతను నిర్వర్తిస్తే, కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలుస్తుందని అన్నారు. లేదంటే చారిత్రక తప్పిదంగా మిగిలిపోతుందని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులను గుర్తించి, వారికి తగిన గౌరవం, పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## అసోంలో ఒకప్పుడు
# అస్థిరత, అశాంతి

**మొదటి పేజీ రువాయి**

ముందుకు సాగుతోందని మోదీ అన్నారు. బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం శాంతి స్థాపన కోసం కృషి చేయడంతో పరిస్థితులు మారాయని పేర్కొన్నారు. ఈశాన్య ప్రాంతంలో వివిధ సంస్థలతో 12 శాంతి ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. ఒక రాష్ట్ర అభివృద్ధికి శాంతి అత్యవసరమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. గత పదేళ్లలో నిజాయితీగా అమలు చేసిన శాంతి ఒప్పందాల వల్ల అసోంలో స్థిరత్వం నెలకొన్నట్లు చెప్పారు. యువత భవిష్యత్తు భద్రత కోసం బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పై విమర్శలు

మునుపటి కాంగ్రెస్ ప్రభుత్వాలు కేవలం వార్తల్లో నిలిచేందుకు ఒప్పందాలు చేసేవని మోదీ విమర్శించారు. ఆ ఒప్పందాలు కాగితాలకే పరిమితమయ్యాయని, యువతను నిరాశలోకి నెట్టాయని అన్నారు. బోడో సమస్య సహా అనేక అంశాల్లో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్? పాలనలో తిరుగుబాటుదారులు, విద్యార్థి సంఘాలతో చేసుకున్న ఏ ఒప్పందమూ ఫలించలేదని విమర్శించారు.

మొదటిసారి ఓటర్లకు పిలుపు

మొదటిసారి ఓటు వేయనున్న యువతకు గత కాంగ్రెస్ ప్రభుత్వాల దుష్పరిపాలన గురించి గుర్తు చేయాలని పార్టీ కార్యకర్తలకు ప్రధాని మోదీ సూచించారు. చిన్న తప్పిదం కూడా రాష్ట్రాన్ని మళ్లీ వెనక్కి నెడుతుందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న ఏఐ రూపొందించిన వీడియోలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అలాగే అసోంలో ఈసారి కూడా హ్యాట్రిక్ విజయం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మోదీ తెలిపారు.

## 'హేట్ స్పీచ్' బిల్లు
# ప్రజాస్వామ్య గొంతును నొక్కేందుకే

**మొదటి పేజీ రువాయి**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన 'తెలంగాణ హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (ప్రివెన్షన్) బిల్లు'పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది ప్రజాస్వామ్య గొంతుకను నొక్కేందుకు ప్రభుత్వం ప్రయోగిస్తున్న ఒక 'క్రూరమైన ఆయుధం' అని ఆయన అభివర్ణించారు. వాళ్లను విమర్శించే వారి నోళ్లు మూయించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి నిరంకుశ చట్టాలను తీసుకువస్తోందని ఆయన సోమవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఈ బిల్లు గనుక చట్టరూపం దాల్చితే, రాజ్యాంగం పౌరులకు కల్పించిన భావప్రకటన స్వేచ్ఛకు, ప్రజాస్వామ్య వ్యవస్థ మూలాలకే పెను ముప్పు వాటిల్లుతుందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.సామాజిక సామరస్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యతే అయినా, దానికోసం తీసుకొస్తున్న ఈ బిల్లులోని నిబంధనలు అత్యంత అస్పష్టంగా ఉన్నాయని కేటీఆర్ విమర్శించారు. "ఈ బిల్లు రూపకల్పనను పరిశీలిస్తే, అమలు యంత్రాంగం వాస్తవ ఆధారాల కంటే అధికారుల వ్యక్తిగత అభిప్రాయాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేలా ఉంది. ఇది కచ్చితంగా అధికార దుర్వినియోగానికి దారితీస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. బిల్లులో పొందుపరిచిన 'వ్యతిరేక భావాలు ప్రేరేపించడం', 'సామాజిక సమగ్రతను దెబ్బతీయడం' వంటి పదాలకు స్పష్టమైన న్యాయ నిర్వచనం, పరిమితులు లేవని ఆయన ఎత్తిచూపారు. ఈ పదజాలం ఉద్దేశపూర్వకంగానే అస్పష్టంగా ఉంచారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలను లక్ష్యంగా చేసుకునేందుకే ఇలా చేశారని ఆయన ఆరోపించారు.ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలను విమర్శిస్తే, వాటిని 'ఫేక్ న్యూస్'గా ముద్రవేసి జైలుకు పంపే ప్రమాదం ఉందని కేటీఆర్ హెచ్చరించారు. ఇప్పటికే దేశంలో విద్వేష ప్రసంగాలను అరికట్టేందుకు ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్‌పీసీ) వంటి చట్టాలు బలంగా ఉన్నాయని గుర్తుచేశారు. "ఇప్పటికే తగినన్ని చట్టాలు ఉండగా, అదనంగా ఈ కొత్త చట్టం తీసుకురావడంలో ప్రభుత్వ ఆంతర్యం ఏమిటి?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని, అణచివేత ధోరణిని విడనాడి ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మంత్రి పొంగులేటిని
# బర్తరఫ్ చేయండి

**మొదటి పేజీ రువాయి**

తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై అక్రమ మైనింగ్, భూ కబ్జా ఆరోపణలు ఉన్నాయని, ఆయన్ను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం సోమవారం గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిసి వినతి పత్రం సమర్పించారు. మంత్రికి సంబంధించిన అక్రమ మైనింగ్, భూ కబ్జాలపై ఆధారాలను గవర్నర్‌కు సమర్పించినట్లు బీఆర్ఎస్ నేతలు తెలిపారు.మంత్రికి సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మైనింగ్ కార్యకలాపాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ ఆరోపించింది. జంట జలాశయాల పరిరక్షణ ప్రాంతాల్లో సైతం మైనింగ్ చేస్తోందని, దీనికి సంబంధించి కనీస అనుమతులు కూడా తీసుకోలేదని పేర్కొంది. ఈ అక్రమాల వల్ల ప్రభుత్వ ఖజానాకు వందల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని ఫిర్యాదులో వివరించింది. ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తే, తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సస్పెండ్ చేశారే తప్ప ప్రభుత్వం స్పందించలేదని నేతలు అన్నారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు నోటీసులు ఇచ్చినట్లు ప్రభుత్వం సభలో అంగీకరించడమే అక్రమాలకు నిదర్శనమని వారు వెల్లడించారు.

## కుమ్మక్కు వల్లే
# మోదీ మౌనం

**మొదటి పేజీ రువాయి**

కంటే రాజకీయాలకు ప్రాధాన్యతను ఇచ్చినందు వల్లే, శబరిమల అంశాన్ని ప్రసంగంలో మోదీ ప్రస్తావించలేదన్నారు.శబరిమలలో ఏం జరిగిందో మర్చిపోయినట్లుగా మోదీ వ్యవహరించారని రాహుల్ విమర్శించారు. అధికార వామపక్ష కూటమి నేతలు అయ్యప్ప ఆలయం బంగారాన్ని స్వాహా చేసి దాని స్థానంలో ఇత్తడిని పెట్టారనే విషయాన్ని ప్రధాని మర్చిపోయారని ఆయన వ్యాఖ్యానించారు. అయ్యప్ప ఆలయానికి నెలవైన పాలక్కడ్ జిల్లాకు వచ్చినప్పుడు శబరిమల గురించి మాట్లాడకపోవడం సరికాదన్నారు. యూడీఎఫ్ కూటమి అధికారంలోకి వస్తే అయ్యప్ప ఆలయంలో జరిగిన అక్రమాలతో సంబంధమున్న వారిపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సోమవారం కేరళలోని పథనంతిట్ట జిల్లా అదూర్‌లో జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార ర్యాలీలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు.

**ఎల్‌డీఎఫ్ కూటమిలో బీజేపీ రహస్య హస్తం**

"ఈసారి కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ - సీపీఎంలతో కూడిన ద్వయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంటోంది. ఈదఫా బీజేపీ పూర్తి మద్దతును కలిగిన వామపక్ష ఎల్‌డీఎఫ్ కూటమితో మేం పోరాడుతున్నాం. ఒక వైపు కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఉంది. మరోవైపు సీపీఎం - బీజేపీల ద్వయం ఉంది. ఎల్‌డీఎఫ్ కూటమిలో బీజేపీ రహస్య హస్తం దాగి ఉంది. సాధారణంగా రహస్య హస్తం లాంటి కాన్సెప్ట్‌లను మార్కెట్లతో ముడిపడిన ఆర్థికవేత్తలు వినియోగిస్తుంటారు. కేరళలో కాంగ్రెస్ అధికారంలోకి రాకూడదని బీజేపీ కోరుకుంటోంది. ఎందుకంటే జాతీయ స్థాయిలో బీజేపీకి సవాల్ విసురుతున్న ఏకైక రాజకీయ శక్తి కాంగ్రెస్ మాత్రమే. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లతో మేం సైద్ధాంతికంగా పోరాడుతున్నాం. ఎల్‌డీఎఫ్ లాంటి కూటమి కేరళలో అధికారంలో ఉన్నా, తమ నియంత్రణలోనే పని చేస్తుందని బీజేపీ భావిస్తోంది. బీజేపీ నియంత్రణలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం ఉన్నందు వల్లే సీఎం పినరయి విజయన్‌పై ఒక్క కేసూ నమోదు కాలేదు. బీజేపీపై సీఎం పినరయి విజయన్ పల్లెత్తు మాట కూడా అనలేదు. బీజేపీ- ఎల్‌డీఎఫ్ కుమ్మక్కుకు ఇవే నిదర్శనాలు" అని రాహుల్ గాంధీ తెలిపారు.

# గృహ నిర్బంధం చేశారనేది నా అనుమానం

**మొదటి పేజీ రువాయి**

అనుమానంగా ఉందన్నారు.

ఎంపీ లక్ష్మణ్ రాజీనామా చేయాలి..!

దేశంలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారని.. తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని ఆయన అంటున్నారని మండిపడ్డారు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనను 50 శాతం సీట్ల ప్రాతిపదికన చేస్తే దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ దీనిపై వితండవాదం చేస్తున్నారని ఆగ్రహించారు. 50 శాతం సీట్లు పెంచుతున్నామని చెప్పినా ఉత్తర భారతదేశానికి నేరుగా లాభం జరుగుతుందని ఆరోపించారు రేవంత్ రెడ్డి. రాజకీయంగా అవసరం ఉన్నప్పుడే సౌత్ ఇండియాను పట్టించుకోవడం లేదని.. ఇక నియోజకవర్గాల పునర్విభజన జరిగితే సౌత్ ఇండియా అవసరం లేకుండా పోతుందని విమర్శించారు.

రాజకీయ పార్టీల సమస్య కాదు..

ఇది పార్టీల సమస్య కాదని.. సౌత్ ఇండియా, ప్రజా సమస్యని చెప్పుకొచ్చారు. దక్షిణ భారత ప్రజల కోసం లక్ష్మణ్ రాజీనామా చేయాలని.. సౌత్, నార్త్ మధ్య అంతరం పెరగొద్దని హితవుపలికారు. తిరుగులేని పాలన వస్తే నియంతృత్వం వస్తుందని.. అది జరగటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దేశంలో బ్రూటల్ మెజార్టీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని.. బీజేపీ నాయకులు దీనిపై అవగాహన తెచ్చుకోవాలని హితవుపలికారు. బాగా పని చేస్తున్న సౌత్ ఇండియాను శిక్షించాలని చూస్తున్నారని మండిపడ్డారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు తాను కేరళలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు.

త్వరలో క్యాన్సర్ పరీక్షలు..

రాష్ట్ర ప్రజలందరికీ త్వరలో క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తామని భరోసా కల్పించారు రేవంత్ రెడ్డి. పంట మార్పిడి విషయంలో రైతులపై ఒత్తిడి తీసుకురామని.. వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చే సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు పెడుతున్నామని, దాంట్లో కోతలు పెట్టమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పక్కదారి పట్టడం లేదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యంతో అసెంబ్లీలో అందరికీ మంచి భోజనం పెట్టారన్నారు. పేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని.. తాము మాత్రం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు.

పోలికే లేదు..!

తనకు, కేసీఆర్‌కు పోలిక లేదని.. ఎన్నికల వేళ తాము ఏం చెప్పామో అదే చేస్తున్నట్లు తేల్చి చెప్పారు. కేసీఆర్ చెప్పిన దానికి చేసిన దానికి సంబంధం లేదని.. ఆయన ఉండటం వల్లే తనకు పేరొచ్చిందని ఎద్దేవా చేశారు రేవంత్. అన్ని పథకాలు కలిపితేనే ప్రజాపాలన అని, రైతులకు అవగాహన కల్పించడంలో మీడియా కీలకపాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీడియా సామాజిక బాధ్యత తీసుకోవాలని సూచించారు. రూ.500ల గ్యాస్ విధానంలో ఎలాంటి మార్పులు లేవని గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్రం సెస్ పేరుతో వసూలు చేస్తున్న డబ్బులు రాష్ట్రానికి ఇవ్వడం లేదని.. 34 శాతం మాత్రమే తిరిగి ఇస్తున్నారని మండిపడ్డారు. కేంద్రానికి నచ్చిన రాష్ట్రాలకు మాత్రమే సెస్ ఇస్తున్నారని ఆరోపించారు రేవంత్ రెడ్డి

# న్యాయవాదుల రక్షణ కోసం ప్రొటెక్షన్ బిల్లు

**మొదటి పేజీ రువాయి**

తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల రక్షణ కోసం అడ్వొకేట్స్ ప్రొటెక్షన్ బిల్లు తీసుకువస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో న్యాయవాదులు వామనరావు దంపతులు హత్యకు గురైన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.పట్టపగలు నడిరోడ్డుపై వారు హత్యకు గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకుల ప్రోద్భలంతోనే వారిని హత్య చేశారని ఆరోపించారు. అప్పట్లో వామనరావు కుటుంబసభ్యులకు న్యాయం జరగలేదని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకే ఈ బిల్లు తీసుకువస్తున్నట్లు చెప్పారు

# జర్నలిస్ట్ కేపీ, మాజీ జెడ్పీటీసీ వెంకట్రాంరెడ్డిల అరెస్ట్

**అసెంబ్లీ ముట్టడి కోసం షాద్ నగర్ పోలీసుల ముందస్తు చర్యలు**

**ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేరేందుకు జైలుకెళ్ళడానికైనా సిద్ధమే**

**స్వరాష్ట్రంలో అరెస్టులు సిగ్గు చేటు**

హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30, షాద్నగర్ : తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆరోపిస్తూ ఈనెల 30న అసెంబ్లీని ముట్టడిస్తామని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల పిలుపుకు ప్రభుత్వం స్పందించి ముందస్తు చర్యలను చేపట్టింది. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ పోలీసులు తెలంగాణ ఉద్యమకారులను అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు,మాజీ జెడ్పిటిసి పి వెంకటరామ్ రెడ్డి,సీనియర్ జర్నలిస్టు వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఎండి ఖాజాపాషా (కేపి)లను ముందస్తు అరెస్టులు చేశారు. వారి ఇళ్ల వద్ద నుండి అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇంటెలిజెన్స్ వర్గాల నివేదిక ప్రకారం స్థానిక పోలీసులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విఫలం చేసేందుకు పలువుని అరెస్టు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు పి. వెంకట్రాంరెడ్డి, జర్నలిస్ట్ కేపీలు పోలీస్ స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించింఛాయనీ, అధికారంలోకి రావడానికి ముందు తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు, హెల్త్ కార్డులు, 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.25 వేల గౌరవ పెన్షన్ అందజేస్తామని, అధికారంలోకి వచ్చాక వారిని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు.



అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ ఫలాలు దక్కడానికి తాము జైలుకు వెళ్లడానికైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. స్వరాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యమకారులకు భయపడి అరెస్టులకు పాల్పడడం హాస్యాస్పదమని అన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**రెండు నెలల నుండి పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలి**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30, నారాయణఖేడ్ :** రెండు నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం పెంచిన 1500 పారితోషకం అమలు చేయాలని సోమవారం నాడు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణఖేడ్ పట్టణంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి రాకముందు ఆశ వర్కర్లు చేస్తున్న సమ్మె దగ్గరికి వచ్చి మా ప్రభుత్వం వస్తే 18000 పెంచుతామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని ఏఎంసీ టార్గెట్ రద్దు చేయాలని రిటర్మెంట్ బెనిఫిట్ అమలు చేయాలని ఈ ఎస్ ఐ - పి ఎఫ్ కల్పించాలని మరణిస్తే మట్టి ఖర్చులు 50 వేలు రిటర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని రిటర్మెంట్ అయిన తర్వాత పెన్షన్ అమలు చేయాలని తదితర అంశాలపై ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ 28 నాడు చలో హైదరాబాద్ కార్యక్రమం పిలుపు ఇస్తే ప్రభుత్వం అంశాలపై చర్చించకపోవడం సిగ్గుచేటని ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర బడ్జెట్లో ఆశ వర్కలకు అధిక నిధులు వారి సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం చూడాలని లేకపోతే అందర్నీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్యామల లక్ష్మీ చంద్రకళ సాయమ్మ నిర్మల రేష్మ భాగ్య సుబ్బమ్మ సంగీత తదితరులు పాల్గొన్నారు.



# మాకు నచ్చకపోతే వాయిదా వేస్తాం.. నచ్చితే ఇచ్చేస్తాం..అంతా మా ఇష్టం.. మీకేంటి కష్టం ?

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 30, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాచలం గ్రామపంచాయతీలో ఆసీలు బహిరంగ వేలం నిర్వహించినప్పుడు గతంలో సంబంధిత గ్రామపంచాయతీ అధికారి ఈవో 82 లక్షలకు 83 లక్షలకు పాట పాడుకోగా ఆసీలు బహిరంగ వేలం పాటను నిలిపివేసి. గ్రామపంచాయతీ ఆదాయం తగ్గిందని మరొక రోజు ఆసీలు పాట నిర్వహిస్తామని ఈరోజు నిర్వహించి మరలా 88 లక్షలకు బహిరంగ వేలం పాట పాడుకొనుగా దీనికి ఆమోదముద్ర ఈవో తెలపడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. గతంలో ఆశీలు పాట ఒక కోటి 25 లక్షలకు దక్కించుకున్నవారు అప్పుడు డబ్బులు చెల్లించకపోవడంతో ఒక కోటి 24 లక్షలకు రెండో వ్యక్తిగా ఉన్నవారికి ఆ పాటను ఇచ్చినారు. అలాంటిది అందరూ ఆశ్చర్యానికి గురయ్యే విధంగా 88 లక్షలకు ఆసీలు పాటను సంబంధిత అధికారి ఆమోదం తెలపడం. ఇదేమిటని అడిగితే మాకు సంబంధిత జిల్లా అధికారులు ఆప్షనల్ రేట్ ఒకటి నిర్ణయిస్తారని ఆ రేటు దాటి లక్ష రూపాయలు ఎక్కువ రావడంతో మేము ఆమోదం తెలిపామని సంబంధిత గ్రామపంచాయతీ ఈవో తెలియజేశారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం ఆసీలు పాట గ్రామపంచాయతీకి సుమారుగా 38 లక్షలు నష్టం జరిగింది. అయినా కూడా సంబంధిత గ్రామపంచాయతీ ఆమోదించడంలో అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు ? ఇంకొక విషయం ఏమిటంటే ఈసారి భద్రాచలం ఆసీలకు సంబంధించి ఏ వాహనం వచ్చినా 100 రూపాయలే తీసుకోవాలని తీర్మానం చేశారంట... ఆ విధంగా చేయవచ్చా చిన్న వాటికి అదే రేటు పెద్దవాటికి అదే రేట్ అయితే ఇబ్బంది పడే వారు ఎవరు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఇతరతర వ్యక్తులు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నాయా... ఈ విధంగా నిర్ణయాలు తీసుకోవడానికి కారణాలు ఏమిటి... ఒకసారి సరైన ఆదాయం రాలేదని వాయిదా వేసిన గ్రామపంచాయతీ అధికారులు రెండవసారి కూడా వాయిదా వేసి కనీసం కోటి రూపాయలు వచ్చేదాకా వెయిట్ చేస్తే పాటను ఆపితే గ్రామపంచాయతీకి ఆదాయం పెరిగేదే కదా అని పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా గ్రామపంచాయతీలో జరిగే కొన్ని కార్యక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలి, అధికారులే కాంట్రాక్టర్లు బినామీ పేర్లపై వర్కులు చేయడం, వాటి బిల్లులను వెంటనే అధికార బలం ఉపయోగించుకొని బిల్లులు చేయించుకోవడం.. పై కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో జరిగే కొన్ని విషయాలపై జిల్లా అధికారులకు, జిల్లా కలెక్టర్ కి త్వరలోనే పూర్తి ఆధారాలతో ఫిర్యాదులు అందించడం జరుగుతుంది అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# డోర్నకల్ మున్సిపాలిటీ అభివృద్ధి దూసుకుపోతోంది

**ఓపట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఫరీద్**

**డోర్నకల్, మార్చి 30, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. 1వ వార్డు నుండి 15వ వార్డు వరకు సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పట్టణంలోని పలు ప్రాంతాల్లో రహదారుల విస్తరణ, మరమ్మతులు చేపడుతూ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలు కల్పించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు కొనసాగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రహదారుల పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మున్సిపల్ చైర్మన్ కొండేటి రాజకుమారి హరినాథ్, వైస్ చైర్మన్ మదా లావణ్య శ్రీనివాస్ ప్రత్యక్షంగా పరిశీలనలు నిర్వహిస్తున్నారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు ఇస్తున్నారు.ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ సహకారంతో డోర్నకల్ మున్సిపాలిటీ రూపురేఖలు మారుతున్నాయి. పట్టణ అభివృద్ధి దిశగా అనేక కీలక కార్యక్రమాలు అమలు అవుతున్నాయి. మౌలిక వసతుల మెరుగుదలతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరుగుతున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఫరీద్ మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం జరగడం వల్ల ప్రజల సమస్యలు గణనీయంగా తగ్గుతున్నాయని అన్నారు. గతంలో ఎదుర్కొన్న రహదారి సమస్యలు, నీటి నిల్వలు వంటి ఇబ్బందులు ఇప్పుడు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు, ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు పాలకులు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ నాయకత్వంలో, మున్సిపల్ చైర్మన్ కొండేటి రాజకుమారి హరినాథ్, వైస్ చైర్మన్ మదా లావణ్య శ్రీనివాస్ సమన్వయంతో పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు.ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని పనులు చేపట్టాలని మహమ్మద్ ఫరీద్ ఆశాభావం వ్యక్తం చేశారు



# రంజాన్ కానుకగా పేద ముస్లింలకు తోఫా పంపిణీ



**డోర్నకల్, మార్చి 30, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
డోర్నకల్ మున్సిపాలిటీ 2వ వార్డులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) సందర్భంగా ముస్లిం సోదరులకు అందిస్తున్న తోఫా సోమవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కొండేటి రాజకుమారి హరినాథ్, వైస్ చైర్మన్ మదా లావణ్య శ్రీనివాస్ చేతుల మీదుగా పేద ముస్లింలకు తోఫా ప్యాకెట్లను పంపిణీ చేశారు, మస్జిద్ అధ్యక్షులు మొహద్ సలీం పాషా, కమిటీ సభ్యులు మొహద్ సర్వర్ రాజా, అహ్మద్, గులాం ముస్తఫా, గౌస్, మున్నా మరియు 2వ వార్డు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండేటి రాజకుమారి హరినాథ్, మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, పండుగల సందర్భాల్లో ఇలాంటి సహాయ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. 2వ వార్డు కౌన్సిలర్ బానోతు ప్రమీల రమేష్, 4వ వార్డు కౌన్సిలర్ ధారావత్ విజయ రమేష్, మాజీ చైర్మన్ వాకుడోత్ వీరన్న, గాజుల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నెగుండ్ల గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**డోర్నకల్, మార్చి 30, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డిప్యూటీ స్పీకర్, డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ ఆదేశాల మేరకు సోమవారం కన్నెగుండ్ల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలలో భాగంగా ఈ సహాయం అందజేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ గడ్డం రమ్య సంపత్ తెలిపారు ఈ సందర్భంగా లబ్ధిదారులకు తోట సతీష్ కు 60,000, తోట ముత్తయ్యకు 20,000, బత్తుల నరేష్ కు 29,500 మొత్తాలుగా ఆర్థిక సహాయం అందజేయబడింది. ఈ సహాయం ద్వారా బాధిత కుటుంబాలకు కొంత ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బత్తుల స్వామి, వార్డ్ మెంబర్ చిలక రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం బాబు, జానపాటి అంజయ్య, జానపాటి వీరభద్రం, తీగల వెంకటేష్, నిమ్మల సైదులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలుస్తూ అవసరమైన సమయంలో అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# సింగరేణి ఓసీటూ విపిఆర్ ఓబి కంపెనీలో ఘోర ప్రమాదం. ఒకరు మృతి

**బీహార్ రాష్ట్రానికి చెందిన ఐదుగురు కార్మికులలో మరొకరు పరిస్థితి విషమం, ముగ్గురికి తీవ్ర గాయాలు**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 30, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి ఓసి -2 విపిఆర్ ఓబీ కంపెనీలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది, సాని ట్రక్ (డంపర్ ) ను ఐదుగురు కార్మికులు మరమ్మతులు చేస్తుండగా టైర్ పేలిపోవడంతో ఒక వ్యక్తి మృతి చెందగా ముగ్గురికి తీవ్రయాలు, మరొకరి పరిస్థితి విషమం గాయపడిన ప్రైవేట్ కార్మికులను సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మణుగూరు సింగరేణి ఓసి టు వి పి ఆర్ ఓబీ కంపెనీ లో సాని ట్రక్ ( డంపర్ ) టైరు బేరింగ్ లాక్ కావడంతో, టైర్లు తీసివేస్తుండగా బేరింగ్ రింగు లూస్ కావడంతో ఎయిర్ లాక్ కావడంతో భారీ శబ్దంతో టైర్ బ్లాస్ట్ అయిందని స్థానిక కార్మికులు చెబుతున్నారు. బీహార్ రాష్ట్రానికి చెందిన సర్వరాజ్ (40) టైర్ ఫిట్టర్ అక్కడికక్కడే మృతి చెందగా సాహెబ్ బల్ యాదవ్ (50) డ్రైవర్ పరిస్థితి విషం. మంద కుమార్ ( 26 ) మెకానిక్, జగదీష్ కుష్వల్ (50 ) టైర్ సెక్షన్, ఎండి తజన్ సారీ ( 26 ) టైర్ ఫిట్టర్ లకు తీవ్ర గాయాలు అయ్యాయి

# రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు ఘనంగా తోఫా పంపిణీ




**డోర్నకల్, మార్చి 30, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
డోర్నకల్ మున్సిపాలిటీ 15వ వార్డులో రంజాన్ (ఈద్–ఉల్–ఫితర్) పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు తోఫా పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థికంగా వెనుకబడిన పేద ముస్లిం కుటుంబాలకు తోఫా ప్యాకెట్లను మున్సిపల్ చైర్మన్ కొండేటి రాజకుమారి హరినాథ్, వైస్ చైర్మన్ మదా లావణ్య శ్రీనివాస్,స్థానిక వార్డు సభ్యుడు గారా రమేశ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.15వ వార్డులో ఉమ్మడి వరంగల్ జిల్లా మైనారిటీ కాంగ్రెస్ కన్వీనర్ య.ఏ. వాజీద్ నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మస్జిద్ అధ్యక్షుడు మొహమ్మద్ సలీం పాషా, కమిటీ సభ్యులు మొహమ్మద్ సర్వర్ రాజా, అహ్మద్, ముస్తఫా, ఖాదర్ బాబా, గౌస్, ఫరీద్, మస్జిద్ మాజీ అధ్యక్షులు మొహమ్మద్ కాలీమ్, షేక్ రజా ఆలీ మొహమ్మద్ ఖాసిం, మొహమ్మద్ షకీల్, సామాజిక కార్యకర్త మొహమ్మద్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు ప్రభుత్వం అందిస్తున్న తోఫా ప్యాకెట్లు పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.

# బైక్-ఆటో ఢీ.. యువకుడికి తీవ్ర గాయాలు




**మహబూబాబాద్, మార్చి 30, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
మహబూబాబాద్ జిల్లా జామాండ్ల పల్లి గ్రామ శివారులో సోమవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కొత్తగూడ మండలం కిష్టపురం గ్రామానికి చెందిన భూర్క ప్రవీణ్ కుమార్ (తండ్రి: భూర్క మల్లయ్య) పోగుల్లపల్లి ఏకలవ్య గురుకుల పాఠశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. బ్యాంకు పనిమీద మహబూబాబాద్ వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో జామాండ్ల పల్లి వద్ద అకస్మాత్తుగా రోడ్డుపైకి వచ్చిన ఆటోను ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో ప్రవీణ్ కుమార్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే 108 వాహనంలో మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. 108 సిబ్బంది విమల దేవి, పైలెట్ సాయికుమార్ ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్స అందించారు.

# దళిత హక్కుల పోరాట సమితి కమిటీ ఏర్పాటు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఇంజ హేమలత ఆధ్వర్యంలో దళిత హక్కుల పోరాట సమితి బొమ్మలరామారం మండల కమిటీ ఏర్పాటు జరిగింది. సోమవారం ఆమె వివరాలు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైనట్లు చెప్పారు. మండల కమిటీ సభ అధ్యక్షులు పిట్టల శంకర్, ప్రధాన కార్యదర్శి ఉద్యమరి నరేందర్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, ఉపాధ్యక్షులు మైలారం రాజు లు హాజరయ్యారు. పాల్గొన్న సీపీఐ మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేశం, కోశాధికారి నల్లగొండ బాలస్వామి, సహాయ కార్యదర్శి కొండమడుగు బాలయ్య కమిటీ సభ్యులు మైలవరం నరసింహ కీసర యాదగిరి తదితరులు కుడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ గ్రామాలలో కమిటీలు జరపాలని యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణములో జిల్లా మహాసభకు కమిటీ సభ్యులు హాజరుకావాలని సభ్యత్వము చేర్పించాలని కమిటీ సమవేశంలో కోరారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు లో జరిగే జిల్లా మహాసభ కరపత్రాల ఆవిష్కరణ జరిగింది.

# రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి...

**- కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్**



**జహీరాబాద్ మార్చ్ 30 హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
పంట మార్పిడితో అధిక దిగుబడి సాధ్యమని కోహిర్ మున్సిపల్ చైర్మన్ తెలిపారు.సోమవారం కోహిర్ పట్టణంలోని రైతు వేదికలో రైతుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతులు ప్రతిసారి ఒకే పంటను సాగుచేసుకోవడం వల్ల పంట దిగుబడి తగ్గుతుందన్నారు. పంటల సాగులో వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. కోహిర్ లో ప్రధాన పంటలైన చెరుకు, అల్లం, మొక్కజొన్న, కంది, ఆలుగడ్డ, తదితర పంటలను రైతులు పంటల మార్పిడి చేసుకుని సరైన సమయంలో సరైన పంటలను పండించాలని అన్నారు. పంటలు మార్పిడి చేయడంతో రైతులకు అధిక దిగుబడులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# యువత, విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసే బెట్టింగ్ మహమ్మారికి దూరంగా ఉండండి: ఎస్.ఐ. వినయ్ కుమార్

హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30, జహీరాబాద్ టౌన్ :
క్రికెట్ బెట్టింగ్‌లు మరియు ఇతర అక్రమ జూదాల పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జహీరాబాద్ టౌన్ ఎస్.ఐ. వినయ్ కుమార్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ముఖ్యంగా డబ్బు సంపాదనపై ఉన్న వ్యామోహంతో యువత తమ విలువైన జీవితాలను పణంగా పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ఆయన ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఈ క్రింది సూచనలు చేశారు:లి
డబ్బు విలువ తెలుసుకోండి:కష్టపడకుండా సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచన మిమ్మల్ని అప్పుల ఊబిలోకి నెడుతుంది. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బును బెట్టింగ్‌లకు తగలేసి వారి నమ్మకాన్ని వమ్ము చేయకండి.
క్రికెట్ ఒక క్రీడ మాత్రమే: క్రికెట్‌ను ఒక వినోదంగా, క్రీడగా మాత్రమే చూడండి. దానిని బెట్టింగ్‌గా మార్చి మీ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దు.
నేర చరిత్ర ప్రభావం: బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొని పోలీసు కేసుల్లో ఇరుక్కుంటే, భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌కు మరియు ఇతర ఉన్నత అవకాశాలకు ఆటంకం కలుగుతుంది.
మానసిక ఒత్తిడి: బెట్టింగ్‌లో డబ్బు కోల్పోయిన వారు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనై, ఆత్మహత్యల వంటి దారుణమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. అటువంటి పొరపాట్లు చేయవద్దు.
అప్రమత్తంగా ఉండండి: మీ పరిసరాల్లో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ లేదా అక్రమ నగదు లావాదేవీలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించండి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.నేటి యువతే రేపటి దేశ భాగ్యవిధాతలు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపాలని వినయ్ కుమార్ ఎస్.ఐ, జహీరాబాద్ టౌన్ పోలీస్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ కోరుతున్నాను.




# గ్యాస్ కోసం తంటా... వాంకిడి ప్రజల గుండెల్లో మంట

**బుకింగ్ చేసినా సిలిండర్ లేదు..ప్రజల క్యూల్లో కడగండ్లు**
**ఆటోలలో సిలిండర్లు - క్యూలో ప్రజలు.. అనుమానాల ముసురు**
**గ్యాస్ కొరతతో గృహిణుల అష్టకష్టాలు**
**వాంకిడిలో గ్యాస్ సంక్షోభం... అధికారులు ఎప్పుడు స్పందిస్తారు?**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో గ్యాస్ సిలిండర్ల కోసం ప్రజల అష్టకష్టాలు స్టాక్ కొరత, ఆలస్యమైన సరఫరా ఎండలో క్యూల్లో నిలబడి ప్రజల వేదన వాంకిడి మండల కేంద్రంలో గృహ అవసరాలకు అత్యవసరమైన హెచ్పీ గ్యాస్ సిలిండర్ల కొరత రోజురోజుకీ తీవ్ర సమస్యగా మారుతోంది. సాధారణంగా ప్రతి ఇంటి రోజువారీ వంటకాలకు అవసరమైన గ్యాస్ సిలిండర్ సులభంగా అందుబాటులో ఉండాల్సిన పరిస్థితిలో, ప్రస్తుతం అది ఒక విలాసవంతమైన వస్తువులా మారిపోయిందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య కారణంగా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు సహా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కాలంలో గ్యాస్ సిలిండర్ కోసం ముందుగానే బుకింగ్ చేసుకున్నప్పటికీ, వినియోగదారుల చేతికి అది సమయానికి చేరడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకసారి బుకింగ్ చేసిన తర్వాత సిలిండర్ కోసం రోజులు, కొన్ని సందర్భాల్లో వారాల పాటు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ఆలస్యంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగస్తులు, కూలీలు, దినసరి పనులు చేసే వారు గ్యాస్ కోసం రోజంతా క్యూలో నిలబడటం వల్ల తమ పనులను కోల్పోతున్నారు. గ్యాస్ ఏజెన్సీ వద్ద పరిస్థితి మరింత దారుణంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. స్టాక్ వచ్చిన రోజుల్లో ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో ప్రజలు గ్యాస్ కార్యాలయం వద్దకు చేరుకుంటున్నారు. ఎండలో గంటల తరబడి క్యూలో నిలబడి తమ వంతు కోసం ఎదురు చూస్తున్నారు. అయినప్పటికీ అందరికీ సిలిండర్లు అందడం లేదు. కొందరికి మాత్రమే సిలిండర్లు దొరుకుతుండగా, మిగిలిన వారు నిరాశతో తిరిగి వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో గ్యాస్ సరఫరాలో అవకతవకలు జరుగుతున్నాయనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. స్థానికుల ఆరోపణల ప్రకారం, వచ్చిన స్టాక్‌లోని కొంత భాగం సాధారణ వినియోగదారులకు కాకుండా ఇతర మార్గాల్లో తరలిస్తున్నారని చెబుతున్నారు. ముఖ్యంగా ఆటోలలో గ్యాస్ సిలిండర్లు వేగంగా తరలిపోతుండడం అనుమానాలకు తావిస్తోంది. సాధారణ ప్రజలు రోజులు గడిచినా సిలిండర్ పొందలేకపోతుంటే, కొందరికి మాత్రం నిమిషాల్లో సిలిండర్లు చేరడం అన్యాయమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి గృహిణులపై మరింత భారాన్ని మోపుతోంది. గ్యాస్ లేకపోవడంతో వారు మళ్లీ పాతకాలపు కట్టెల పొయ్యిలపై వంట చేయాల్సి వస్తోంది. అయితే కట్టెలు కూడా సులభంగా లభించడం లేదని వారు చెబుతున్నారు. మార్కెట్‌లో కట్టెల ధరలు పెరగడంతో వాటిని కొనడం కూడా కష్టంగా మారింది. దీనివల్ల రోజువారీ వంటకాలు చేయడం ఒక పెద్ద సమస్యగా మారింది. చిన్నపిల్లలున్న కుటుంబాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. పిల్లలకు సమయానికి ఆహారం అందించలేక తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఈ ఇబ్బందులను తట్టుకోలేక మరింత కష్టాలు పడుతున్నారు. గ్యాస్ కొరత కేవలం వంట సమస్యకే పరిమితం కాకుండా కుటుంబాల జీవన విధానాన్ని పూర్తిగా దెబ్బతీస్తోంది. ప్రజలు తమ బాధలను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. గ్యాస్ సరఫరా వ్యవస్థలో పారదర్శకత లేకపోవడం, స్టాక్ నిర్వహణలో నిర్లక్ష్యం, వినియోగదారుల సమస్యలను పట్టించుకోకపోవడం వంటి అంశాలు ఈ సమస్యను మరింత పెంచుతున్నాయని వారు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం తమ బాధ్యతను సరిగా నిర్వర్తించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి వినియోగదారుడికి సమయానికి గ్యాస్ సిలిండర్ అందేలా సరైన ప్రణాళికతో సరఫరా చేయాలని కోరుతున్నారు. అలాగే బుకింగ్ చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, క్యూలో నిలబడి ఇబ్బందులు పడకుండా టోకెన్ వ్యవస్థ లేదా షెడ్యూల్ ప్రకారం పంపిణీ చేయాలని సూచిస్తున్నారు. ఇక సంబంధిత అధికారులు కూడా ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. గ్యాస్ సరఫరా ప్రక్రియపై పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించి, ఎక్కడైనా అవకతవకలు ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలి. వినియోగదారుల హక్కులను కాపాడేలా చర్యలు చేపట్టాలి. మండల ప్రజలు ఈ సమస్యకు త్వరితగతిన పరిష్కారం కనుగొనాలని ఆశిస్తున్నారు. ప్రతి ఇంటికి సమయానికి గ్యాస్ సిలిండర్ అందేలా వ్యవస్థను పటిష్టం చేయాలని కోరుతున్నారు. లేదంటే ఈ సమస్య మరింత తీవ్రమై ప్రజల జీవన విధానాన్ని పూర్తిగా దెబ్బతీసే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం వాంకిడి మండలంలో గ్యాస్ కొరత ఒక సాధారణ సమస్యగా కాకుండా ప్రజల జీవితాలను ప్రభావితం చేసే ప్రధాన సమస్యగా మారింది. దీనిపై తక్షణమే స్పందించి పరిష్కారం చూపడం అధికారుల బాధ్యతగా మారింది.

**గ్యాస్ దొరక్క గందరగోళం... ప్రమాదాలకు దారి తీస్తున్న నిర్లక్ష్యం**

మండల కేంద్రంలో హెచ్‌పీ గ్యాస్ సిలిండర్ల కొరత రోజు రోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో సాధారణ ప్రజల జీవనం గందరగోళానికి గురవుతోంది. గృహిణులు రోజువారీ వంట పనులు నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిలిండర్లు ఎప్పుడు వస్తాయో స్పష్టత లేకపోవడంతో ప్రజలు అనిశ్చితిలో మగ్గుతున్నారు. సిలిండర్లు వచ్చిన సమాచారం అందిన వెంటనే పెద్ద సంఖ్యలో వినియోగదారులు గ్యాస్ కార్యాలయం వద్దకు చేరుకుని బారులు తీరుతున్నారు. అయితే స్టాక్ పరిమితంగా ఉండటంతో కొద్ది సేపట్లోనే అయిపోతుండడం వల్ల, చాలామంది ఖాళీ చేతులతో తిరిగి వెళ్లాల్సి వస్తోంది. మళ్లీ ఎప్పుడు వస్తుందో?అన్న సందేహం ప్రతి ఒక్కరి మనసులో ఆందోళన కలిగిస్తోంది. ఈ గందరగోళ పరిస్థితుల మధ్య ఒక ప్రమాదకర ఘటన కూడా చోటుచేసుకుంది. గ్యాస్ కోసం త్వరగా వెళ్లే క్రమంలో ఒక ద్విచక్ర వాహనదారుడు అదుపు కోల్పోయి బోల్తా పడ్డాడు. అదృష్టవశాత్తూ అతనికి పెద్ద ప్రమాదం జరగలేదు. సంఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి అతనికి సహాయం అందించారు. వాహనాన్ని లేపి, బాధితుడిని ఆదుకొని ఉపశమనం కలిగించారు. ఈ ఘటన అక్కడున్న వారిలో కొంతసేపు భయాందోళనకు కారణమైంది. గ్యాస్ సరఫరాలో ఉన్న లోపాలు ప్రజలను ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లోకి నెడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన ప్రణాళికతో గ్యాస్ సరఫరా నిర్వహించి, వినియోగదారులకు సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకపోతే, ఈ ఇబ్బందులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





# రాజకీయాలతో పాటు మానవతా సేవల్లో ముందుండే నాయకుడు జుత్తుక నాగేశ్వరరావు

**పేదల కోసం క్యాండిల్ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ సేవలు**

**అన్యాయాలపై నిరంతరం పోరాడే ధైర్యవంతుడు**

**యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న జగ్గంపేట నాయకుడు**

**జగ్గంపేట, మార్చి 30, హైదరాబాద్ పల్స్ న్యూస్ :** జగ్గంపేట ప్రాంతంలో సామాజిక సేవకు ప్రతీకగా నిలుస్తున్న వ్యక్తి జుత్తుక నాగేశ్వరరావు. ఆయన స్వగ్రామం రామవరం. మధ్య తరగతి కుటుంబంలో జుత్తుక జియ్యన్న, నూకాలమ్మ దంపతులకు నాలుగో సంతానంగా జన్మించిన నాగేశ్వరరావు చిన్నప్పటి నుంచే సేవాభావాన్ని అలవాటు చేసుకున్నారు. రాజకీయ ప్రస్థానాన్ని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా ద్వారా ప్రారంభించిన ఆయన, జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదిగారు. అనంతరం జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి ప్రజా సమస్యలపై చురుకుగా పోరాడారు. ప్రస్తుతం బహుజన సమాజ్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా కొనసాగుతూ, కాకినాడ జిల్లా అడ్వైజర్‌గా పదోన్నతి పొంది బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. రాజకీయాలకే పరిమితం కాకుండా మానవతా విలువలను ఆచరణలో చూపించడం ఆయన ప్రత్యేకత. పేదలు, అనాధలు ఆకలితో ఉండకూడదనే సంకల్పంతో "క్యాండిల్ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్"ను స్థాపించి, భిక్షాటన చేసేవారికి, కార్మికులకు తరచుగా భోజనాలు పంపిణీ చేస్తున్నారు. చలికాలంలో అవసరమైన వారికి వస్త్రాలు అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. సమాజంలో జరిగే అన్యాయాలపై ఆయన ఎప్పుడూ నిశ్శబ్దంగా ఉండరు. బలహీన వర్గాలపై జరిగే అణచివేతను ధైర్యంగా ఎదుర్కొంటూ, వారికి న్యాయం జరిగే వరకు పోరాడటం ఆయన లక్షణం. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తున్నారు. జుత్తుక నాగేశ్వరరావు చేస్తున్న సేవా కార్యక్రమాలు జగ్గంపేట ప్రాంతంలో ఆశాకిరణంలా మారాయి. ఆయన పనితీరు యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ, సమాజంలో మార్పు తీసుకురావాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలనే సందేశాన్ని అందిస్తోంది. ఇలా రాజకీయ నాయకుడిగానే కాకుండా నిజమైన సేవకుడిగా జుత్తుక నాగేశ్వరరావు పేరు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తోంది.



# తాళ్లూరులో బీసీ ఆత్మీయ సమావేశం విజయవంతం..కమిటీ కృతజ్ఞతలు

**తాళ్లూరు గ్రామంలో బీసీ ఐక్యవేదిక ఆత్మీయ సమావేశం ఘన విజయవంతం**

**సభాధ్యక్షులుగా పంపన రామకృష్ణ నాయకత్వానికి ప్రత్యేక అభినందనలు**

**రాష్ట్ర, జిల్లా స్థాయి బీసీ నాయకుల చైతన్య ప్రసంగాలు ఐక్యత భావం పెంపొందించినందుకు నాయకులకు కృతజ్ఞతలు**

**సమావేశానికి హాజరైన బీసీ సోదర సోదరీమణులకు ధన్యవాదాలు**





**గండేపల్లి, మార్చి 30, హైదరాబాద్ పల్స్ న్యూస్:** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన బీసీ ఐక్యవేదిక ఆత్మీయ సమావేశం విజయవంతంగా పూర్తైంది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ తాళ్లూరు బీసీ సంక్షేమ సంఘం కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలిపింది. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా వ్యవహరించిన ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పంపన రామకృష్ణకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే రాష్ట్ర జేఏసీ కన్వీనర్ మార్గాని నాగేశ్వరావు, అఖిలభారత పద్మశాలి పురోహిత సంఘం అధ్యక్షులు ఆమంచి ఆంజనేయ గురుస్వామి, బీసీ జాతీయ ఉపాధ్యక్షులు కుండల సాయి, బొందు లీల, రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ శంకర్ సింగ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పంచికట్ల రామకృష్ణ యాదవ్, జిల్లా అధ్యక్షులు వియ్యపు అప్పలస్వామి తదితరులు పాల్గొని బీసీల ఐక్యతపై చైతన్యవంతమైన ప్రసంగాలు చేశారు. అలాగే చాత్తాడ శ్రీ వైష్ణవ సంఘం సభ్యులు, తాళ్లూరు గ్రామ సర్పంచ్ శీలమంతుల వీరబాబు సహా అనేక మంది నాయకులు ఈ కార్యక్రమం విజయానికి తోడ్పడ్డారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ, తాళ్లూరు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అయినవిల్లి దుర్గాప్రసాద్, ఆబోతుల అప్పారావు రెడ్డి, పద్మశాలి సంఘం, యాదవ సంఘం, రజక, నాయి బ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సమావేశానికి విచ్చేసిన బీసీ కుల సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత ఐక్యతతో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ధర్మ పరిరక్షకులు అవధూత గిరి

**- మాధవానంద సరస్వతి**

**- దత్తగిరి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు**





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30, ఝరాసంగం :** సనాతన ధర్మ పరిరక్షణ, విశ్వ మానవ ధర్మ ప్రచారం, పేదలకు వైదిక విద్య అందించడం, ప్రభుత్వ వైద్యశాలకు ఉచితంగా కోట్లు విలువచేసే భూదానం, గోసేవ, నిత్యం ఆధ్యాత్మిక చింతనతో కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవాభావంతో ముందుకు సాగుతున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ అభినందనీయులని రంగంపేట (బసవకళ్యాణ్) పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి పేర్కొన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని శ్రీ దత్త క్షేత్రాన్ని ఆయన సందర్శించారు. వారికి ముందుగా ఆలయ రాజు గోపురం వద్ద శ్రీపాద స్వామి వైదిక పాఠశాల విద్యార్థుల బృందం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జ్యోతిర్లింగాలు, దత్తాత్రేయ స్వామి, ఆదిశంకరాచార్యుల అద్దాల మండపం, పంచవృక్షాలు, గోమందిరం తదితర మందిరాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్‌ను శ్రీ మాధవానంద సరస్వతి పూలమాలశాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, ఆనందగిరి మాత, నందిని గిరి, భక్తులు పాల్గొన్నారు.



# సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించిన ఆశ వర్కర్లు

**ఆశా వర్కర్లకు 18000 వేతనం ఇవ్వాలి**

**హామీలు అమలు చేయమంటే అరెస్టులు చేస్తారా ?**

**ప్రభుత్వ నిర్బంధానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్ల రాస్తారోకోలు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 30, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఆశా వర్కర్లకు 18 వేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్లు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మార్చి 28న హైదరాబాద్ లో కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగించి వేలాది మంది ఆశా వర్కర్లను, సిఐటియు నాయకులను అక్రమంగా అరెస్టు చేసింది. ఈ అరెస్టులను ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఆశా వర్కర్లు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడారు ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయమంటే అక్రమ అరెస్టులు చేయటం అన్యాయమని పేర్కొన్నారు, ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు ఎన్నికల మేనిఫెస్టోకు విరుద్ధంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నందుకు ముఖ్యమంత్రి, మంత్రుల మీదనే పోలీసులు కేసులు నమోదు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఎంత నిర్బంధాన్ని ప్రయోగించిన పోరాటాన్ని కొనసాగిస్తామని సిఐటియు ఆశా వర్కర్ల యూనియన్ పేర్కొన్నది, ఓట్ల కోసం అధికారం కోసం హామీలు ఇచ్చి ఇప్పుడు విస్మరిస్తారని నాయకులు ప్రశ్నించారు పోరాటం




కొనసాగుతుందని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ సిఐటియు నాయకులు తార, నాగమణి, కృష్ణవేణి, పద్మ ,విజయ, శ్రీలత, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్.కె అబిదా, బయ్యా రాము ,కెవిపిఎస్ రాయల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కురవి మండలంలో రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన ప్రచారం



**కురవి, మార్చి 30, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో రోడ్డు భద్రత, హెల్మెట్ అవసరంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు కురవి పోలీసులు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. కురవి ఎస్ఐ గంద్రాతి సతీష్ పర్యవేక్షణలో ఆటోకు మైక్ ఏర్పాటు చేసి ఊరూరా తిరుగుతూ ప్రజలకు రోడ్డు భద్రతపై సూచనలు తెలియజేస్తున్నారు. ఈ ప్రచారంలో భాగంగా హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ గంద్రాతి సతీష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, ప్రమాదాలు లేని మండలంగా కురవిని తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎస్ఐ జయకుమార్, ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ రేగ్య నాయక్, మహిళా కానిస్టేబుళ్లు అనిత, పుష్ప పాల్గొన్నారు.

# రోడ్డు గుంతల కారణంగా ప్రమాదం.. యువకుడికి తీవ్ర గాయం



**మహబూబాబాద్, మార్చి 30, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నామాలపాడు గ్రామానికి చెందిన కుంజ శివ గంధంపల్లి ఆసుపత్రికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదానికి గురయ్యాడు. నామాలపాడు వద్ద రోడ్డు మీద ఉన్న గుంతలను తప్పించేందుకు ప్రయత్నించగా అదుపు తప్పి కిందపడిపోయి తలకు తీవ్ర గాయమైంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని తీవ్ర రక్తస్రావాన్ని నియంత్రించి గాయానికి కట్టుకట్టి ప్రథమ చికిత్స అందించారు. తరువాత పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. స్థానికులు రోడ్ల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, గుంతలను వెంటనే పూడ్చాలని అధికారులను కోరుతున్నారు.

# గడ్డిమందు బ్యాన్ చేయాలి..! పారాక్వాట్ వల్ల పెరుగుతున్న ప్రాణనష్టం



**డోర్నకల్, మార్చి 30, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** డోర్నకల్ క్షణికావేశంలో మనుషులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు పెరుగుతున్నాయని డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్, సోమవారం అసెంబ్లీలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదకరమైన పారాక్వాట్ గడ్డిమందుపై వెంటనే నిషేధం విధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. డోర్నకల్ మండలం బొడ్రాయితండాలో గత ఏడాదిలోనే 12 మంది ఈ గడ్డిమందు తాగి మృతి చెందడం తీవ్ర విషాదకరమని తెలిపారు. ఈ మందు తీసుకున్న తర్వాత 10--20 లక్షలు ఖర్చు చేసినా ప్రాణాలు కాపాడటం చాలా కష్టమని చెప్పారు. కుటుంబాలు అప్పుల భారంతో మరింత కృంగిపోతున్నాయని పేర్కొన్నారు. పారాక్వాట్ వాడకం వల్ల భూసారం తగ్గిపోతుందని, దాంతో రైతులు మరింతగా ఎరువులు, పురుగుమందులు వాడాల్సి వస్తోందని హెచ్చరించారు. ఇది వ్యవసాయానికి కూడా నష్టం కలిగిస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే పారాక్వాట్ అమ్మకాలపై నియంత్రణ విధించి, వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తం కావాలని, దేశవ్యాప్తంగా ఈ గడ్డిమందును బ్యాన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తక్షణ చర్యలు అవసరం" అని అసెంబ్లీలో స్పష్టం చేశారు.

# పటాన్చెరు డివిజన్ విద్యుత్ కార్యాలయం ఎదుట ఆర్టిజన్ కార్మికుల ధర్నా

**ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదు**

**ఈనెల ఏప్రిల్ 8వ తేదీన విద్యుత్ కార్మికుల సమ్మె సురువు**





**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30 :** విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టీ.వీ.ఏ.ఈ. జేఏసీ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పటాన్చెరు డివిజన్ విద్యుత్ కార్యాలయం ఎదుట రాష్ట్ర విద్యుత్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు సోమవారం రెండవ రోజు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆర్టిజన్ కార్మికులకు ప్రభుత్వం నిబంధన ప్రకారం ఏపీఎస్సిబి రూల్స్ వర్తింపజేయాలని, సమాన పనికి సమాన వేతనం అందజేయాలని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించలని కోర్టు తీర్పు ఇచ్చింది. అయినా విద్యుత్ యాజమాన్యం ప్రభుత్వం గత సంవత్సరం నుండి వినతి పత్రాలు అందజేసిన పట్టించుకోవడంలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టిజన్ కార్మికుల ను విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని మరియు మీటర్ రీడింగ్ వర్కర్లను మరియు పోల్.టు.పోల్ వర్కర్లను ఎఫ్. ఓ.సి వర్కర్లను కూడా విద్యుత్ సంస్థలను విలియం చేసుకోవాలని ప్రభుత్వాన్ని పటాన్చెరు డివిజన్ విద్యుత్ కార్మికుల జేఏసీ అధ్యక్షులు పర్వయ్య కార్యదర్శి రఘు డిమాండ్ చేశారు. విద్యుత్ కార్మికులకు మద్దతుగా సంగారెడ్డి జిల్లా విద్యుత్ కార్మిక సంఘాలు ధర్నా కార్యక్రమానికి మద్దతు తెలిపారు అనంతరం యాజమాన్యం ప్రభుత్వం కరెంట్ కార్మికుల కు న్యాయమైన హక్కులు ఇవ్వడానికి వెనుకడవద్దాన్ని 24 గంటలు కుటుంబాలకు దూరంగా ఉంటూ సుదూర ప్రాంతాల్లో నుండి వచ్చి విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా పని చేస్తున్న కార్మికులకు అప్సెబ్ రూల్స్ వర్తింప జేయాలను డిమాండ్ చేశారు.ఏప్రిల్ 2వ తేదీ గురువారం రోజు సంగారెడ్డి సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా మరియు వంటావార్పు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది అలాగే , ఏప్రిల్ 8వ తేదీ వరకు యాజమాన్యం ప్రభుత్వం విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల జేఏసిని పిలిచి చర్చలు జరపకపోతే 8వ తేదీ బుధవారం రోజు కార్మికులమంతా సమ్మెకు వెళ్లడం జరుగుతుంది. కాబట్టి పూర్తిస్థాయిలో రైతులకు, ప్రజలకు, వాణిజ్య వ్యాపార వేతలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన యాజమాన్యం ప్రభుత్వం పూర్తిస్థాయిలో బాధ్యత వహించాల్సి ఉంటుంది. కాబట్టి ఆలోచన చేసి న్యాయపరమైన హక్కులనే కార్మికులు అడగడం జరుగుతుంది కాబట్టి ఎట్టి పరిస్థితిలో యాజమాన్యం ప్రభుత్వం ఆలోచన చేయకపోతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని దానికి ప్రభుత్వం యాజమాన్యం బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కార్మికులు రమేష్, మురళి, అక్షయ్, శివ, సుధాకర్, నర్సింలు, సత్యనారాయణ గౌడ్, సుబ్బారెడ్డి, అనిల్, ఉమాకాంత్, సురేష్, రవీందర్, శివలిల, కవిత తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరు ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ సంచలన ఆరోపణలు





**రామచంద్రపురం, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30 :** సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలో కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ మీడియా సమావేశంలో నియోజకవర్గంలో అక్రమ మైనింగ్, భూ కబ్జాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో మైనింగ్ చర్చలో వందల కోట్ల అవినీతిని చిన్న తప్పుగా చూపడం సరికాదని విమర్శించారు.

**అక్రమ మైనింగ్ ఆరోపణలు**

లక్డారం ప్రాంతంలో అక్రమ మైనింగ్ జరుగుతున్నా గత ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. 2023లో 38 క్రషర్ల ద్వారా రూ. 380 కోట్ల అక్రమ మైనింగ్ జరిగినా ప్రభుత్వం స్పందించలేదు. పటాన్ చెరు క్రషర్లకు అనుమతులు లేకుండా కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

**భూ కబ్జాలు, అవినీతి ఆరోపణలు**

ఖాజీపల్లి, కుత్బుల్లాపూర్ సరిహద్దుల్లో ఫైర్ స్టేషన్ పేరుతో రూ. 90 కోట్ల కుంభకోణం. ఇంద్రేశం, పోచారం ప్రాంతాల్లో ఎమ్మెల్యే అనుచరులు వేల కోట్ల భూ కబ్జాలకు పాల్పడ్డారు. మధుసూదన్ రెడ్డి వ్యవహారంపై సీబీసీఐడీ విచారణకు హరీశ్ రావు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్.

**డిమాండ్లు, విమర్శలు**

ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు, సిట్ ద్వారా సమగ్ర విచారణ చేపట్టాలి.117 రైతుల వద్ద పాసుపుస్తకాలు ఇస్తామని చెప్పి డబ్బులు వసూలు, కాంట్రాక్టర్లతో అభివృద్ధి నిధుల దుర్వినియోగం. అసెంబ్లీలో ప్రజా సమస్యలు చర్చించకుండా అవినీతి పరులకు మద్దతు దురదృష్టకరం; ఎమ్మెల్యే ఆస్తులపై పూర్తి విచారణ కోరారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డిని 2024 మార్చి 15న అక్రమ మైనింగ్ కేసులో పోలీసులు అరెస్ట్ చేశారు.

**అరెస్ట్ వివరాలు**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం లక్డారం గ్రామంలో 'సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్స్' కంపెనీ ద్వారా అనుమతులకు మించి, లీజు గడువు ముగిసినా ప్రభుత్వ భూముల్లో మైనింగ్ చేశారని ఆరోపణ. తహసీల్దార్ ఫిర్యాదు మేరకు పటాన్ చెరు పోలీసులు అక్రమ మైనింగ్, ఛీటింగ్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి తెల్లవారుజామున అరెస్ట్ చేశారు.

**సంఘటనా వివరాలు**

స్పెషల్ టాస్క్ ఫోర్స్ నివేదికల ఆధారంగా లక్డారం, రుద్రారం, చిట్కుల్ గ్రామాల్లో 5 మైనింగ్ సంస్థలు సీజ్ చేయబడ్డాయి.

అరెస్టు సమయంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసులను అడ్డుకోవడంతో ఉద్రిక్తత.

మధుసూదన్ రెడ్డిని మూడు రోజుల కస్టడీకి తీసుకున్నారు; తర్వాత రిమాండ్.

సంబంధిత పరిణామాలుఈ కేసు మేరకు 2024 జూన్‌లో ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మహిపాల్ రెడ్డి, మధుసూదన్ ఇళ్లలో సోదాలు నిర్వహించింది. రూ.300 కోట్ల అక్రమార్జన ఆరోపణలు ఉన్నాయి. రామచంద్రాపురంలో ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ మైనింగ్, భూ కబ్జాలపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.

అసెంబ్లీలో మైనింగ్ అంశంపై చర్చ జరిగినప్పుడు వందల కోట్ల రూపాయల అవినీతిని చిన్న తప్పుగా పేర్కొనడం సరైంది కాదని ఆయన విమర్శించారు. హరీశ్ రావు నిజాయితీగా ఉంటే మధుసూదన్ రెడ్డి వ్యవహారంపై సీబీసీఐడీ విచారణకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పవిత్రమైన అసెంబ్లీలో ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించాల్సిందిపోయి అవినీతి పరులకు మద్దతుగా మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. లక్డారం ప్రాంతంలో అక్రమ మైనింగ్ జరుగుతున్నప్పటికీ గతంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని క్రషర్లకు సరైన అనుమతులు లేకుండానే కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. 2023లో 38 క్రషర్ల ద్వారా అక్రమంగా మైనింగ్ జరిగినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. రూ. 380 కోట్ల అక్రమ మైనింగ్‌ను చిన్న విషయంగా చూపించడం సరికాదని వ్యాఖ్యానించారు. ఖాజీపల్లి, కుత్బుల్లాపూర్ సరిహద్దుల్లో ఫైర్ స్టేషన్ పేరుతో ?90 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ఇంద్రేశం, పోచారం ప్రాంతాల్లో భూ కబ్జాలు జరిగాయని, ఎమ్మెల్యే మరియు ఆయన అనుచరులు వేల కోట్ల రూపాయల అక్రమార్జనకు పాల్పడ్డారని విమర్శించారు. ఈ వ్యవహారాలన్నింటిపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రైతులకు పాసుపుస్తకాలు ఇప్పిస్తామని చెప్పి 117 మంది రైతుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేశారని కూడా ఆరోపించారు. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అభివృద్ధి నిధులను దుర్వినియోగం చేశారని, 2014తో పోలిస్తే ఎమ్మెల్యే ఆస్తులపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని కోరారు. అక్రమాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని, సిట్ ఏర్పాటు చేయాలని కాటా శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

# సత్ప్రవర్తన కలిగిన విద్యార్థులే రేపటి ఉత్తమ సమాజం

**సర్కిల్ ఇన్స్పెక్టర్ వినాయక రెడ్డి**

**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30 :** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పటాన్చెరు కు చెందిన జాతీయ సేవా పథకం రెండు యూనిట్ల ఆధ్వర్యంలో పోచారం మరియు కట్ట పోచారం గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాలలో నేడు స్కూల్ క్యాంపస్ లో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాలు, దంత సమస్యలపై చికిత్స మరియు సైబర్ క్రైమ్ మహిళ సంరక్షణ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం ప్రవీణ తెలిపారు. ఉదయం వేళలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో విద్య ఆరోగ్యం సామాజిక అంశాలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. ఎం ఎన్ ఆర్ డెంటల్ హాస్పిటల్ వారి సహకారంతో స్కూల్ విద్యార్థులకు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు మరియు గ్రామ ప్రజలకు ఉచిత డెంటల్ చెక్ అప్ చేయించడం జరిగింది. తదుపరి పటాన్చెరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ వినాయక రెడ్డి వాలంటీర్లకు ఉమెన్స్ సేఫ్టీ, యాంటీ డ్రగ్ డ్రైవ్, సైబర్ క్రైమ్ మరియు ట్రాఫిక్ రూల్స్ అంశాల పైన అవగాహన కల్పించారు. సిఐ తో ముఖాముఖి చర్చలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ చట్టపరమైన, సాంఘిక, ఆర్థికపరమైన నేరాలపై చర్చించడం జరిగింది. చట్ట నియమ నిబంధనలను సక్రమంగా పాటించినచో మరియు పోలీస్ వారికి సహకారం అందించినచో మంచి సమాజాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని, ఓటర్లుగా, క్లైంట్లుగా వినియోగదారులుగా ప్రజలు నిజాయితీగా ఉన్నట్లయితే ఉత్తమ సమాజం ఏర్పడుతుందని, స్నేహపూర్వక పోలీస్ వ్యవస్థను అభివృద్ధి చెందించవచ్చునని సిఐ అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ప్రొఫెసర్ ఆకుల వెంకటేశం, డాక్టర్ కరుణ కుమారి, ఇతర పోలీస్ సిబ్బంది, ఎంఎన్ఆర్ డెంటల్ కళాశాల డాక్టర్ శ్రావ్యా మరియు డా.జోసెఫ్ తదితరులు, విద్యార్థులలో ఆరోగ్యపరమైన, సేవాపరమైన అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.




# మున్సిపల్ వర్కర్ల పెండింగ్లో ఉన్న 36 నెలల పిఎఫ్ డబ్బులు వెంటనే చెల్లించాలి

**ఎండ తీవ్రతను ఉద్దేశించి పని గంటల సమయాన్ని తగ్గించాలి**

**తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఇ. శంకర్**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకాగజ్ నగర్ పట్టణ మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కమిషనర్ కి తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఇ శంకర్ మాట్లాడుతూ మున్సిపల్ వర్కర్ల పెండింగ్లో ఉన్న 36 నెలల పిఎఫ్ డబ్బులు వెంటనే చెల్లించాలనీ 2 నెలలుగా పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం ఎండ యొక్క తీవ్రతను ఉద్దేశించి పని గంటలు తగ్గించేదని అలాగే ఈ సంవత్సరం కూడా ఎండ తీవ్రత ఎక్కువ ఉండడం వలన వెంటనే పని గంటలు కూడా తగ్గించాలని కోరారు. అలాగే గత సమ్మె సందర్భంగా ఇచ్చినటువంటి హామీని నెరవేర్చాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవ్, రమేష్ ఉపాధ్యక్షులు మల్లేశ్ ఉపాధ్యక్షులు జిల్లా నాయకులు శ్యామల తార ఎం శ్రీనివాస్ రఫీక్ ప్రవీణ్ సత్తయ్య బాపు సందీప్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు అండగా '102 అమ్మ ఒడి' సేవలు

**గ్రామీణ ప్రాంతాల్లో నమ్మకంగా మారిన అంబులెన్స్ వ్యవస్థ**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**

కొమురంభీం జిల్లా కాగజ్‌నగర్ మండలంలో గర్భిణీ స్త్రీలకు '102 అమ్మ ఒడి' అంబులెన్స్ సేవలు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయి. ఈస్గం పీహెచ్‌సీ మరియు కాగజ్‌నగర్ ఏరియా ఆసుపత్రి పరిధిలోని గ్రామాల నుంచి గర్భిణీలను నెలవారీ చెకప్‌ల కోసం ఆసుపత్రులకు తరలించడం, అవసరమైన స్కానింగ్ పరీక్షలు చేయించడం, అనంతరం సురక్షితంగా తిరిగి గ్రామాలకు చేర్చడం వంటి సేవలను ఈ వాహనాలు సమర్థంగా నిర్వహిస్తున్నాయి.ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణ సౌకర్యాల కొరత ఉన్న నేపథ్యంలో ఈ సేవలు గర్భిణీలకు భరోసా కల్పిస్తున్నాయి. అలాగే ఆసుపత్రుల్లో డెలివరీ అయిన బాలింతలను వారి ఇండ్లకు సురక్షితంగా చేర్చడం ద్వారా కుటుంబ సభ్యులకు కూడా ఉపశమనం కలిగిస్తున్నారు. ఎండాకాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అంబులెన్స్‌లో ఐస్ చిల్లర్ బాక్స్‌ను ఏర్పాటు చేసి, తాగునీరు చల్లగా అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణలో ఈ సేవలు కొనసాగుతున్నాయి. కెప్టెన్ ఎస్. మహేందర్, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్, జిల్లా కోఆర్డినేటర్ నరేష్ యాదవ్ సూచనల మేరకు 102 సిబ్బంది సమయానికి స్పందిస్తూ సేవలను అందిస్తున్నారు. మొత్తంగా '102 అమ్మ ఒడి' సేవలు గర్భిణీ స్త్రీల ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషిస్తూ, గ్రామీణ ఆరోగ్య వ్యవస్థలో విశ్వసనీయంగా నిలుస్తున్నాయి.

## రెండవ బ్యాచ్ వార్డ్ సభ్యుల శిక్షణ వాయిదా

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట ఎంపీడీవో కార్యాలయంలో జరిగే రెండవ బ్యాచ్ వార్డ్ సభ్యుల శిక్షణ తరగతులు తత్కలికాంగ వాయిదా పడినట్లు ఎంపీడీవో నాగవేణి, ఎంపీఓ ఆవుల కిషన్ లు సోమవారం తెలిపారు. ఈనెల 30వ తేదీ నుండి ప్రారంభం కావాల్సిన రెండవ బ్యాచ్ 102 మంది వార్డు సభ్యుల శిక్షణ ఏప్రిల్ నాలుగవ తేదీ నుండి పదవ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ విషయాన్ని వార్డు సభ్యులు గమనించాలని కోరారు

# పటాన్‌చెరులో ప్రభుత్వ భూమి ఆక్రమణలపై ఎంఆర్‌ఓకు కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు



**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 30 :**
పటాన్‌చెరు మండలం పరిధిలోని పోచారం గ్రామ సర్వే నెంబర్ 62లో జరుగుతున్న ప్రభుత్వ భూమి ఆక్రమణలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 42 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ ప్రభుత్వ స్థలంలో కొందరు అక్రమంగా ఇళ్లు, ఇతర నిర్మాణాలు చేపట్టారని ఆరోపిస్తూ సోమవారం నాడు కాంగ్రెస్ నాయకులు ఎంఆర్‌ఓకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. సర్వే నెంబర్ 62తో పాటు నక్షా బాట పోచారం గ్రామం, రామేశ్వరబండ, ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 453 మధ్య ఉన్న పౌనదిని సమగ్రంగా సర్వే చేయాలని వారు డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాల వల్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోందని పేర్కొంటూ, తక్షణమే అధికారులు స్పందించి హద్దులు గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ భూములను కాపాడటంతో పాటు చట్టవిరుద్ధంగా ఆక్రమణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు అధికారులను విజ్ఞప్తి చేశారు.

# ఎఫ్‌ఎల్‌ఎస్ పరీక్షలు విజయవంతం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ మండలంలోని ఎంపీపీఎస్ కోసిని, రాస్పెల్లి, ఆరిగూడ పాఠశాలల్లో మూడవ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేయడానికి నేషనల్ అచీవ్మెంట్ సర్వే ఆధ్వర్యంలో ఫౌండేషన్ లెర్నింగ్ స్టడీ (ఎఫ్ఎల్ఎస్) పరీక్షలు నిర్వహించారు. కోసినిలో 8 మంది, రాస్పెల్లిలో 6 మంది, ఆరిగూడలో 18 మంది విద్యార్థులు మొత్తం 32 మంది పరీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఆత్రం ప్రమీల, ప్రధానోపాధ్యాయులు బడుగు సదానందం, ఉపాధ్యాయులు రజిత, శారద, ఫీల్డ్ ఇన్స్ట్రక్టర్ అంజలి పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్ట్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లుల మంజూరి కోసం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా సోమవారం ఉదయం రాజపేట మండలంలోని పలువురు మాజీ సర్పంచ్ లను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ లింగారెడ్డి ఆధ్వర్యంలో నర్సాపురం మాజీ సర్పంచి నాగిర్తి గోపాల్ రెడ్డి బేగంపేట మాజీ సర్పంచ్ పంబ కరుణాకర్ లను అరెస్టు చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా చేపట్టే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేయడం న్యాయం కాదని, పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరి చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్ లు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించకుండా అక్రమ అరెస్టులు చేయడం అన్యాయం అన్నారు.

# అవగాహనతో డిజిటల్ మోసాలను అధిగమించండి

**గీతం విద్యార్థులకు సైబర్ నిపుణుల సూచన**
**సైబర్ అవగాహనపై చైతన్యపరచేలా శిక్షణ**







**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30 :**
సైబర్ నేరాలను నివారించడానికి అవసరమైన జ్ఞానాన్ని సమకూర్చుకుని, అవగాహనతో డిజిటల్ మోసాలని అధిగమించాలని హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయ విద్యార్థులకు సైబర్ నిపుణులు సూచించారు. సైబర్ భద్రతపై మరింత అవగాహనను సమాజంలో వ్యాప్తిచేయగల బాధ్యతాయుతమైన డిజిటల్ పౌరులుగా ఎదగాలని అభిలషించారు. గీతంలోని సైబర్ స్పేసుపై అవగాహన, బాధ్యతాయుతమైన కార్యక్రమం (స్పార్క్ క్లబ్) విద్యార్థుల కోసం 'సైబర్ అవగాహన, చైతన్య సదస్సు'ను సోమవారం నిర్వహించారు. దీనిని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, న్యూఢిల్లీకి చెందిన ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్ (ఐఎఫ్ఎఫ్), సైబరాబాదుకు చెందిన సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీఎస్సీ) సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ స్వల్ప వ్యవధి శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎస్.వి.హరికృష్ణ, సంగారెడ్డి డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సీఎస్సీకి చెందిన రష్మి శ్రీవాస్తవ, ఇండియా ఫ్యూచర్ ఫౌండేషన్ (ఐఎఫ్ఎఫ్)కు చెందిన శాలిని రాథోర్, శిఖర్ ద్వివేది వంటి నిపుణులు పాల్గొని, సైబర్ సెక్యూరిటీపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించారు. డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటంపై ఆచరణాత్మక మార్గదర్శకత్వాన్ని అందిస్తూ, ఆసక్తికరమైన, ప్రయోగాత్మక శిక్షణా కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. బాధ్యతాయుతమైన ఆన్ లైన్ ప్రవర్తనను నిపుణులు ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఎలాంటి హానికరమైన లేదా అనైతిక డిజిటల్ కార్యకలాపాలను ప్రోత్సహించవద్దని, ఒకవేళ ఏదైనా ఆన్ లైన్ మోసం జరిగిన వెంటనే సైబర్ నేరాల జాతీయ హెల్ప్ లైన్ 1930లో కానీ, లేదా *cybercrime.gov.in* ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, సైబర్ పరిశుభ్రతపై అవగాహన, పాస్ వర్డ్ నిర్వహణ, ప్రామాణీకరణ ఉత్తమ పద్ధతులు, ఈ-మెయిల్, మెసేజింగ్, సోషల్ మీడియా ప్లాట్ ఫారాల సురక్షిత వినియోగం వంటి కీలక అంశాలను సృజిస్తూ, 'సైబర్ హైజీన్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్'ను నిర్వహించారు. స్పార్క్ క్లబ్ ద్వారా తమ సమాజాలలో సైబర్ అవగాహనను వ్యాప్తిచేయడంలో చురుకుగా పాల్గొనమని విద్యార్థులను ప్రోత్సహించారు. పరిశ్రమ నిపుణుల నుంచి నేరుగా నేర్చుకునే ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని గీతం కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రజోపయోగం కోసం ఉమ్మడి కార్యక్రమాలకు గల మార్గాలను అన్వేషించడానికి గీతం సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ లను సందర్శించాలని నిపుణులను సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా ఆహ్వానించారు. ఈ కార్యశాలను కృత్రిమ మేధస్సు-డేటా సైన్స్ (ఏఐ అండ్ డీఎస్) విభాగాధిపతి డాక్టర్ వి.శిరీష నిర్వహించగా, అదే విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.శశివర్ధన్ సమన్వయం చేశారు.

# వెన్నారం గ్రామంలో కోతుల బెడదకు చెక్... సర్పంచ్ హామీ అమలు



**డోర్నకల్, మార్చి 30, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :**
డోర్నకల్ మండలం, వెన్నారం గ్రామ ప్రజలను చాలాకాలంగా ఇబ్బందులకు గురి చేస్తున్న కోతుల సమస్యకు ఇక చెక్ పడింది. వెన్నారం గ్రామ సర్పంచ్ జక్కుల కౌసల్య ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ కోతులను పట్టించి దూర ప్రాంతాలకు తరలించే కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించారు. గ్రామంలో గత కొన్ని నెలలుగా కోతుల బెడద తీవ్రంగా పెరిగి ప్రజల జీవన విధానాన్ని అస్తవ్యస్తం చేసింది. ఇళ్లపై దాడులు, పంటల నష్టం, ఆహార పదార్థాల నాశనం వంటి సమస్యలతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రావడానికి కూడా భయపడే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించిన సర్పంచ్ జక్కుల కౌసల్య ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కోతులను సురక్షితంగా పట్టించి అటవీ ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమం గ్రామంలో వేగంగా కొనసాగుతోంది. సర్పంచ్ తీసుకున్న ఈ చర్యలపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, "ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకత్వం ఇదే" అని ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కుల కౌసల్య మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం. ప్రజల భద్రత, సౌకర్యాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాం" అని తెలిపారు. కోతుల బెడద నుంచి ఉపశమనం కలిగించడంతో వెన్నారం గ్రామంలో ఇప్పుడు ప్రశాంత వాతావరణం నెలకొంది.

# ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 4 సం.రాలుగా పెండింగ్ లో ఉన్న హత్య కేసు ఛేదన

**జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్, ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన స్వల్ప కాలంలోనే దీర్ఘకాలిక హత్య కేసు ఛేధన**
**ఎస్పీ గప్రత్యేక శ్రద్ధ, కేసు పురోగతికి ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు**
**నిందితులను పట్టుకోవడంలో సఫలీకృతులైన పోలీసులు**

హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఒక హత్య కేసును కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపిఎస్ ప్రత్యేక శ్రద్ధతో కేసును పునః పరిశీలన చేయుటకు ప్రత్యేక పోలీస్ టీమ్ ను ఏర్పాటు చేసి, ప్రత్యేకంగా ఎస్పీ పర్యవేక్షణలో, కేసు పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకొని, నిందితులను ఛేదించడంలో సఫలీకృతులయ్యారు. వివరాల్లోకి వెళ్తే ... 2022 సంవత్సరంలో పెంచికల్పేట్ మండలానికి చెందిన సాగర్ అనే వ్యక్తి ఆసిఫాబాద్ నుండి గుండి గ్రామానికి వెళ్లే దారిలో శవమై కనిపించగా దాన్ని అనుమానస్పద మరణంగా పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి హత్యగా నిర్ధారించారు. ఆ హత్య కేసు నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉండెను అట్టి కేసును జిల్లా ఎస్పీ నితికా పంత్, నేతృత్వంలో ఆసిఫాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రవీందర్, కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, ఐటి కోర్ కానిస్టేబుల్ మహేష్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేసి, వారికి తగిన సూచనలు ఇచ్చి దర్యాప్తు కొనసాగించారు. విధి నిర్వహణలో చాకచక్యం, సాంకేతిక మాధ్యమాల ద్వారా ఆధారాలు సేకరించి నిందితులను గుర్తించి విచారణ చేపట్టారు.


నిందితుల వివరాలు :
**ఎ1: కొండూరి మల్లేశ్వరి, భర్త:** స్వామి, వయస్సు: 41 సంవత్సరాలు, కులం: బెస్త, వృత్తి: బీసీ బాయ్స్ హాస్టల్ (కౌటాల)లో కుక్, నివాసం: తాళ్లపేట్ గ్రామం, దండేపల్లి మండలం, మంచిర్యాల జిల్లా.
**ఎ2: ఎన్నం అశోక్, తండ్రి:** లక్ష్మయ్య, వయస్సు: 36 సంవత్సరాలు, కులం: పద్మశాలి, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ద్వారకా నగర్, కాగజ్‌నగర్ మండలం – పరారీలో ఉన్నాడు
ఎ3: చెన్నూరి స్వామి ఏ తిరుపతి, తండ్రి: లచ్చయ్య, వయస్సు: 27 సంవత్సరాలు, కులం: పద్మశాలి, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: ఆగర్ గూడ గ్రామం, పెంచికల్పేట్ మండలం.

**హత్యకు కారణం:**
ప్రధాన నిందితురాలైన మల్లిశ్వరీ కుమార్తెతో, బాధితుడు మాట్లాడుతున్నాడనే అనుమానం మరియు వ్యక్తిగత విభేదాల కారణంగా నిందితులు ముందుగానే పథకం వేసి హత్య చేశారు.

**నేర విధానం:**
నిందితులు సాగర్ ను కాగజ్‌నగర్‌కు రమ్మని పిలిచి, ఆటోలో ఎక్కించి ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామ శివారులోని పంట పొలాల వద్దకు తీసుకెళ్లి, దాడి చేసి గొంతు నులిమి హత్య చేశారు. అనంతరం అక్కడి నుండి పరారయ్యారు.

**అరెస్టు మరియు తదుపరి చర్యలు:**
సాంకేతిక మాధ్యమాల ద్వారా ఆధారాలు సేకరణ మరియు విచారణలో నిందితులు నేరాన్ని ఒప్పుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరచి రిమాండ్‌కు పంపించారు. పరారీలో ఉన్న ఎ2 నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోంది.

**కేసు చేదనలో కృషిచేసిన పోలీసులను అభినందించిన ఎస్పి**
దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న హత్య కేసు చేదనలో కృషిచేసిన ఆసిఫాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రవీందర్, కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, ఐటి కోర్ కానిస్టేబుల్ మహేష్ లను ఎస్పీ నితిక పంత్ ప్రత్యేకంగా అభినందించారు.




## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన
# సర్పంచ్ గంధమల్ల నవనీత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం జాల గ్రామంలో ఎస్సీ కాలనీ సీసీ రోడ్డు పనులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సర్పంచ్ గంధమల్ల నవనీత నరసింహులు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొల్లూరు లావణ్య కరుణాకర్, వార్డు సభ్యులు భగత్ సింగ్, కొల్లూరి సౌజన్య, కొండం ధనమ్మ, బత్తుల బాలయ్య, కొండం ముత్తం రెడ్డి, దొమ్మాట లక్ష్మి, కొన్నాల పరమేశ్వర్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# షేక్ మున్వర్ పై పీడీయాక్ట్ కేసు నమోదు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 30, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామానికి చెందిన షేక్. మున్వర్ తండ్రి షఫీ, గంజాయి అక్రమ రవాణా చేస్తున్నందుకు 2024, 2025 సంవత్సరాలలో బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ నందు రెండు (02) కేసులు,2024 లో లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ నందు (01) కేసు, 2024లో ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లో (01) కేసు నమోదు చేయడం జరిగింది. చివరిగా 2025 ఏప్రిల్ నెలలో దుండిగల్ పిఎస్ లో 98 కేజీల గంజాయిని సరఫరా చేస్తూ దొరకగాఅక్కడ కూడా కేసు నమోదు చేయడం జరిగింది. ఈ ఐదు కేసులలో షేక్.మున్వర్ మొత్తం 287 కేజీల గంజాయిను సరఫరా చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నందున అతనిపై పి ఐ టి ఎన్ డి పి ఎస్ యాక్ట్ (పీడియాక్ట్) కొరకు పాల్వంచ డిఎస్పీ ఆర్.సతీష్ కుమార్ సూచనలతో సీఐ కె.సతీష్ ప్రతిపాదించగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పర్యవేక్షణలో ప్రతిపాదిత ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి సీఐడి అడిషనల్ డీజిపి చారు సిన్హా ఐపిఎస్ 16.02.2026 నాడు డిటెన్షన్ ఆర్డర్ (నిర్భంద ఉత్తర్వులు) ను జారీ చేయగా 18.02.2026 నాడు డిటెన్షన్ ఆర్డర్ ప్రతులను షేక్.మున్వర్ కు అందజేసి చేసి అతనిని చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించడం జరిగింది. 17.03.2026 తేదీన అడ్వైజరీ బోర్డు (సలహా మండలి) షేక్.మున్వర్ పై వచ్చిన నిర్భంద ఉత్తర్వులపై విచారణ జరిపి భౌతిక,సాంకేతిక ఆధారాలను పరిశీలించి, పి ఐ టి ఎం డి పి ఎస్ (పీడీ యాక్ట్) యాక్ట్ ను సమర్థిస్తూ సంవత్సర కాలం చర్లపల్లి జైల్లో నిర్బంధించాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ప్రస్తుత సమాజంలో ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావాన్ని చూపించే గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను సేవించినా, సరఫరా (రవాణా) చేయడం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి




వారినైనా ఉపేక్షించేది లేదని,వారిపై ఉన్నతాధికారుల ఆదేశాలతో పీడియాక్ట్ లను నమోదు చేయడం జరుగుతుందని సీఐ సతీష్ తెలిపారు. అంతేకాకుండా పట్టుబడిన నిందితులు గంజాయి అక్రమ రవాణా ద్వారా సంపాదించిన ఆస్తులను కూడా కోర్టు ఉత్తర్వులతో జప్తు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# పెండింగులో ఉన్న వేతనాలు చెల్లించకుంటే ఏప్రిల్ 1 నుంచి నిరవధిక సమ్మె
## ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్


**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30, కుమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి:**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికులకు పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలను చెల్లించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం రోజున ఏఐటియుసి ఆధ్వర్యంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భోగే ఉపేందర్ మాట్లాడుతూ వేతనాలు చెల్లించకుంటే ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఆసిఫాబాద్ సెగ్మెంట్లో పనిచేస్తున్న 600 మంది కార్మికులు ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తారని హెచ్చరించారు. వేతనాలు చెల్లించాలని ఎల్ అండ్ టి యాజమాన్యాన్ని అనేక సార్లు కలిసినప్పటికి రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నరే తప్ప, వేతనాలు చెల్లించడం లేదని, వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు పిల్లలను చదివించలేక పోతున్నారని, కుటుంబాలను పోషించుకోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నాం. పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించకుంటే భగీరథ కార్మికుల కుటుంబాలు రోడ్డు మీద పడే అవకాశం ఉందని అన్నారు.అలాగే మాకు 1). నాలుగు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి. ప్రతీ కార్మికుడికి బోనస్ చట్టం ప్రకారం చెల్లించాలి. కనీస వేతనం రూ.26 వేలు అందించాలి. 2). కార్మికులందరికీ పెట్రోల్ అలవెన్స్, మొబైల్ బిల్లులను కంపెనీ భరించాలి. 3). సమాన పనికి




సమాన వేతనం అమలు చే యాలి. 4). కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. గ్రీన్ చానల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే ప్రతినెలా ఒకటో తేదీనే వేత నాలు చెల్లించాలి. 5). ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలి. 6). జాతీయ పండుగలకు వేతనంతో కూడిన సెలవులు ప్రకటించాలి. 7). ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి వాటి పూర్తి వివ రాలను కార్మికులకు తెలియజేయాలి. 8). కార్మికులపై పని ఒత్తిడి తగ్గించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరి చిరంజీవి, మిషన్ భగీరత కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు చాపిడి బాలేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంషద్, ప్రధాన కార్యదర్శి షకీర్, వివిధ మండల నాయకులు రఫీక్, శివ, శ్రీకాంత్,మారుతి, పురుషోత్తం, వెంకటేష్, శ్రీకాంత్, గౌతమ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా సబ్- డివిజినల్ పోలీసు నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30, సంగారెడ్డి ప్రతినిధి:** మార్చ్–30, సోమవారం సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ (గ్రౌండ్స్) పక్కన నూతన సంగారెడ్డి ఉపవిభాగ పోలీసు కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా సంగారెడ్డి ఉపవిభాగ పోలీసు నూతన కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం సిబ్బంది కార్యకలాపాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉండటంతో పాటు ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని, ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ అవుతాయని అన్నారు.పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, డీసీఆర్బీ డిఎస్పీ సురేందర్ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, రాము నాయుడు, రామకృష్ణ రెడ్డి, కిరణ్ కుమార్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, అనిల్, సబ్–డివిజినల్ పోలీసు అధికారులు, డిఎస్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# గాలి కుంటువ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామంలో సోమవారం పశువైద్య ఉ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల పశు వైద్యాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గాలి కుంటువ్యాధి నివారణ టీకాల



కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల పశు వైద్యాధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐనాల మహేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, గ్రామ ఉపసర్పంచ్ నూకల శ్రీనివాస్ యాదవ్, 1వ వార్డు మెంబర్ చాడ కర్ణాకర్ రెడ్డి, జల్లారు లక్ష్మణ్ యాదవ్, చాడ మురళి రెడ్డి, తుర్కపల్లి మండల ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు ఈద రమేష్, గ్రామస్తులు రాకేష్, శ్రీనివాస్, అనిల్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్వారీలో పడి మృతిచెందిన చిన్నారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చి 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
సత్తుపల్లి మండలంలోని ఎన్టీఆర్ కాలనీలో క్వారీలో పడి మృతి చెందిన చిన్నారుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మృతి చెందిన చిన్నారుల కుటుంబ సభ్యులను ఆయన





పరామర్శించి వారి మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని ఆరోపించారు. ఊరు సమీపంలో అక్రమంగా క్వారీలకు అనుమతులు ఇచ్చి చిన్నారుల ప్రాణాలను బలి తీసుకోవడం సరైనది కాదన్నారు. ఈ క్వారీలకు అనుమతులు ఇచ్చిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మృతుల కుటుంబాలకు రెండు కోట్ల ఎక్స్గ్రేషియా తో పాటు ఆ కుటుంబంలోని సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఆ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోలేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు ఆధార్ పార్టీ తుంగ హరికృష్ణ, నాయకులు ఉన్నారు.

# మల్లన్న కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30, నారాయణఖేడ్ :**
కల్హేర్ మండలం ఖానాపూర్ (కె) గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న మల్లన్న స్వామి మేడాలమ్మ మరియు కేతమ్మ వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి తోపాటు యువ నాయకులు రోషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మాణిక్ ప్రభు, నాయకులు మోహన్ సాగర్, సాయిలు, విట్టల్, దత్తు రెడ్డి, భూమయ్య తదితరులు ఉన్నారు

# సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాలు: ప్రజావాణి దరఖాస్తులపై తక్షణ చర్యలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30, సంగారెడ్డి ప్రతినిధి:**
జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, ప్రజావాణికి అందిన దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించాలని ఆమె సూచించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్తో కలిసి ప్రజల నుండి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా, ప్రతి దరఖాస్తుకు ప్రాధాన్యత ఇస్తూ, సంబంధిత శాఖల అధికారులు నిర్దిష్ట గడువులోగా పరిష్కారం చూపాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రజావాణిలో రెవెన్యూ, ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, మహిళా సంక్షేమం, బీసీ అభివృద్ధి, నీటిపారుదల, రవాణా, పశుసంవర్ధక శాఖ, మున్సిపాలిటీలు, ఉపాధి హామీ పథకం వంటి వివిధ రంగాలకు సంబంధించిన సుమారు 50 దరఖాస్తులు అందాయి. అధికారులు ప్రజల సమస్యలను సానుభూతితో ఆలకించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చూడాలని కలెక్టర్ సూచించారు. జవాబుదారీతనం, పారదర్శకతతో కూడిన పాలన అందించడం ప్రభుత్వ లక్ష్యమని ఆమె పునరుద్ఘాటించారు

# గ్లోబల్ అవార్డు అందుకుంటున్న పబ్బోజు శోభారాణి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మార్చ్ 30, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేటకు చెందిన ప్రముఖ గాయని పబ్బోజు శోభారాణికి గ్లోబల్ నారీ సేవా శిరోమణి పురస్కారం లభించింది. హైదరాబాదులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్ యోగా అకాడమీ చైర్మన్ డాక్టర్ మల్లెపూల వెంకటరమణ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు రాజకీయ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని శోభారాణి చెప్పారు.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.